ఆదివారము

Reg. No. M. 4479 ఆంధ్రపత్రిక విడిపత్రికఅణా

Founder: K. NAGESWARA RAO. Editor: S. SAMBHU PRASAD.

Vol. 1 * ANDHRA PATRIKA, MADRAS, SUNDAY, 4-10-42 * No. 18

అమెరికాకు హిందూమహాసభ రాయబారము

సావర్కారుగారి ప్రకటన

ప్రతిష్టంభపరిష్కారమునకు హిందూమహాసభ ప్రయత్నములు

వర్కింగుకమిటీ సమావేశము

న్యూఢిల్లీ, అక్టోబరు 3:—

"భారతదేశములో జాతీయప్రభుత్వ మేర్పరుచుట అవసరమని మనము బ్రిటిషు ప్రభుత్వమువారికి నచ్చజెప్పజాలకపోయినందువల్ల హిందూమహాసభవారు అమెరికా సం॥ రా॥ లకు రాయబారము పంపగోరుచున్నారు" అని అ. భా. హిందూమహాసభాధ్యక్షుడగు శ్రీ వి. డి. సావర్కారుగారు పత్రికా ప్రతినిధులతో సంభాషించుచు చెప్పిరి.

మరియు సవర్కారుగారిట్లు చెప్పిరి:— భారతదేశములో ఐకమత్యములేనిది జాతీయ ప్రభుత్వ మేర్పరుచుటకు వీలులేదని బ్రిటెను చెప్పుచుండెను. ఆంగ్లపత్రికలు చేయుచున్న ప్రచారం మూలకముగా, భారతదేశమునకు బ్రిటెను సంపూర్ణస్వాతంత్ర్య మొసంగ వాగ్దానము చేసెననియు, భారతీయులలో ఐకమత్యము లేదనియు అమెరికా ప్రజలు తలచుచున్నారు. నిజ మేమన హిందూమహాసభవారు దాదాపు అన్నిసంఘములయొక్కయు, అన్ని పార్టీలయొక్కయు ప్రతినిధులతో సమాలోచనలు జరిపినంటనే సంపూర్ణ స్వాతంత్ర్యము కావలెననికోరు హిందువులు, చాలమంది మహమ్మదీయులు, క్రైస్తవేత్యాది పార్టీలవారు ఏకమై ఒకే జాతీయ వాంఛ వెలిబుచ్చునట్లు చేసిరి. భారతదేశము స్వతంత్ర దేశమని వెంటనే అంగీకరింపవలెనని దీని యర్థము. అంగీకరింపవలెనని మాత్రమే మనమిప్పుడు కోరుచున్నాము. ఎందుకనగా, వెంటనే భారతసైన్యమును వృద్ధిచేయుశక్తి తమకులేదని భారతీయులు గ్రహించుచున్నారు. ఈ కారణము చేత యుద్ధ సమయములో ఒక జాతీయ ప్రభుత్వ మేర్పడ నివ్వవలెను. సైనిక విషయములలో సర్వాధికారము భారత సర్వసైన్యాధిపతికే యుండవచ్చును. ఈ విషయములలో అందరుకలిసి ఒకే కోర్కె కోరుచున్నారు ఐనను, భారతీయులను ఒక స్వతంత్రజాతిగా నంగీకరించుటకును, అధికారమును భారతీయుల హస్తగతము చేయుటకును చర్చిల్, ఎమెరీగారలు నిరాకరించిరి. భారతదేశమునకు స్వాతంత్ర్యమొసంగు నుద్దేశ్యము బ్రిటెనుకు లేదని యిందువల్ల స్పష్టమగుచున్నది.

అందరు కలిసి పోరాడవలసిన అవసరము కలుగుటచేత, భారతదేశవ్యవహారములయందు ప్రసక్తి కలిగియున్న అమెరికా సం॥ రా॥ ప్రజలు తమ నైతిక బలముకుబడిని ఉపయోగించి, బ్రిటెను భారత స్వాతంత్ర్యము నంగీకరించునట్లును, హిందూమహాసభవారి నాయకత్వమున నేర్పడగల జాతీయప్రభుత్వమునకు అధికారము సంక్రమించునట్లును చేయవలెను.

కార్యవర్గ సమావేశము

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 3:—

రెండు రోజులనుండియు హిందూమహాసభ కార్యవర్గము వారు గావించుచున్న చర్చలు యింకను ప్రారంభావస్థలోనే యున్నవి. డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారు ఢిల్లీ వచ్చి వర్కింగ్ కమిటీవారితో సమాలోచనలు జరుపుపరకు తుదినిర్ణయ మేదియు గావింపబడదు. ఇంతవరకు జరిగిన చర్చలవలన కార్యవర్గ సభ్యులలోఅభిప్రాయభేదమున్నట్లు వ్యక్తమైనది. తమ ప్రయత్నములు సఫలమగునని రాజా మహేశ్వర దయాళు పార్టివారు ఆశతోనున్నారు. "జాతీయ రంగ" మేర్పరచుటకై తాము యింకను ప్రయత్నములు సాగింపవలెనని వారు వాంఛించుచున్నారు. ప్రభుత్వమువారు ప్రతిష్టంభనమును నివారించునట్లు ఒత్తిడిచేయవలెనని వారు తలచుచున్నారు. బ్రిటెనుకును, అమెరికా సం॥ రా॥ లకును రాయబారము పంపు సూచనలుగూడ చేయబడినవి. ఇది యిట్లుండ, ప్రస్తుత పద్ధతులతో రాయబారములు జరుపుటవల్ల ప్రయోజనము లేదని చెప్పి, ఇతరసూచనలు గావించుచున్న పార్టీ మరియొకటి కలదు. శ్రీశ్యామప్రసాదముఖర్జీగారికై కమిటీవారు వేచియున్నారు. ఆయన సలహా పుచ్చుకొని కమిటీవారు నిర్ణయములు చేతురు. "జాతీయరంగములో" ఆజాద్ ముస్లిమ్ పార్టీవారిని గూడ చేరుచుటకు సింధు ప్రధాని అల్లాబక్షుగారితోగూడ సంభాషణలు జరుగుచున్నవి.

(ఆసోసియేటెడ్ ప్రెస్)

ప్రస్తుత రాజకీయ స్థితిగతులసూర్చియు, ముఖ్యముగా ఆగస్టు31 తేదీని తాము గావించియుండిన తీర్మానము గూర్చియు హిందూమహాసభ కార్యవర్గమువారు 5 గంటలకాలము చర్చలు జరిపిరి. శ్రీ వి. డి. సవర్కరుగారు అధ్యక్షత వహించిరి. బొంబాయి మాజీమంత్రి శ్రీ కె. ఎమ్. మున్షీ గారు సభలోమాట్లాడి, సభవారికి కొన్ని నిశ్చితమైన సూచనలు గావించిరి. మహాసభవారి ప్రధాన రాజకీయసిద్ధాంతములకు సంబంధించిన తీర్మానమును గూర్చి తరువాత చర్చ ప్రారంభమయ్యెనని తెలియుచున్నది. పాకిస్థాను విషయమై హిందూమహాసభవారి వైఖరిగూడ తీర్మానములో కలదు. ఈ చర్చ రేపుగూడ జరుగును.

నేటి ఉదయము ప్రత్యేకోపసంఘసభ్యులగు శ్రీ రాజా మహేశ్వరదయాళుగారును మెహర్ చందు ఖానాగారును సింధుప్రధాని అల్లాబక్షుగారితో మాట్లాడిరి.

రాయబారములు భగ్నము కాలేదు

మహాసభా కార్యదర్శి ఒక ప్రకటన గావించుచు, రాయబారములు భగ్నమయ్యెనని కొందరు గావించిన సూచనను నిరాకరించుచున్నాడు. రాయబారములు భగ్నము కాలేదు. ఏ రాజకీయ సంస్థగూడ నిదివరలో కలిగింపజాలనిఐకమత్యము("నేషనల్ ఫ్రంటు) యిప్పుడు హిందూ మహాసభవారి ప్రయత్నములవల్ల చేకూరెను" అని ఆయన చెప్పుచున్నాడు. (అ. ప్రె.)

నాయకులసభ

హక్కు, ముఖర్జీగారలు ఢిల్లీ వెళ్లిరి

కలకత్తా, అక్టోబరు 3:—

జనసామాన్యానకు సరసమైన ధరలు వచ్చునట్లు రయితులకు తోడ్పడుటకై బెంగాల్ ప్రభుత్వమువారొక స్కీము తయారుచేసియుండిరి. ఈ స్కీమును ఇండియాప్రభుత్వ ప్రతినిధులతో చర్చించుటకుగాను బెంగాల్ ప్రధాని ఫజ్లుల్ హక్కుగారును, ఆర్థికశాఖ మంత్రి డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారును నేటి మధ్యాహ్నము ఢిల్లీ బయలుదేరివెళ్లిరి.

ఢిల్లీలో 6 తేది జరుగు వివిధ రాజకీయ పక్షనాయకుల యిష్టాగోష్ఠి సభలో బెంగాలుప్రధాని పాల్గొనును. ప్రస్తుత రాజకీయ స్థితులను విచారించి ప్రతిష్టంభ నివారణకై మార్గములు సూచించుటకై ఈసభ సమావేశపరుపబడినది. (అ. ప్రె.)

స్టాలిన్గ్రాడు భీషణయుద్ధము

నాలుగు ప్రదేశముల ఘోరమగు పోరాటములు

పట్టణవాయవ్యాన టిమొషెంకోసేనల యుద్ధతి

70 రోజులు అహోరాత్రము రక్షణసంరంభము

మాస్కో, అక్టోబరు 3:—

ఇప్పటికి 70 రోజులనుంచి అహోరాత్రములు స్టాలిన్గ్రాడు రక్షణలో సోవియటు సైనికులు మరఫిరంగుల దెబ్బలను, బాంబుల దెబ్బలను, అగ్నిని, టాంకు యుద్ధములను, ముష్టాముష్టి యుద్ధములను యెదుర్కొంటున్నారు. ఈ పట్టంగతి యేమి గానున్నదో దానిమీదనే అనేక ముఖ్యాంశములు ఆధారపడి ఉన్నవని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

నాల్గు ప్రధానయుద్ధములు

ఇంకను యిట్లు వ్రాయుచున్నాడు. నాలుగుప్రదేశములలో పెద్దయుద్ధములు జరుగుచున్నవి. పట్టణం లోపల ముఖ్యంగా వాయవ్యంగా ఉన్న పారిశ్రామిక ప్రదేశంలో ఒకటి; ఉత్తరంనుండి డాన్ వైపు సోవియటు యుద్ధతి రెండోది; దక్షిణంనుంచి సోవియటుదాడి మూడోది; డాన్ నదివంతెనల చుట్టు జరుగుచున్న సంరంభం నాల్గోది. అన్నిట్లోకి వాయవ్యప్రదేశంలో జరుగుతున్నది చాలా క్లిష్టమైనది. ఇప్పుడు పట్నమంతాగూడా డాన్ మలుపు వాయవ్య మూలనుంచి స్టాలిన్గ్రాడుచుట్టు ఉన్నరక్షణవలయం వరకు యుద్ధరంగంగా మారింది. డాన్ మలుపులో 20 జర్మను డివిజనులు స్టాలిన్గ్రాడు యుద్ధరంగములలోకి దూకటానికి సిద్ధంగా ఉన్నట్లు అంచనా వేయబడినది. ఉన్నను, మధ్యమధ్య జర్మను యుద్ధ సహాయపు టెలిఫోను టెలిగ్రాఫు తంతులు తెగిపోవటంతో వారి ఆలోచనలు అనుకున్నట్లుగా సాగటంలేదు. గతవారం జర్మను సైన్యములు రావటంలో గూడా ఆటంకం గలిగింది.

భీషణయుద్ధం

అయినా స్టాలిన్గ్రాడు ప్రదేశంలో భీషణ యుద్ధం జరుగుతున్నది. ఒక సోవియటు దళము శత్రుదళములో రెండువందల ఘందిని హతమార్చెను. మూడు జర్మనుల దాడులను వెనుకకుపెట్టిరి. ఒక పదాతిదళమును నాశముజేసిరి. స్టాలిన్గ్రాడు వాయవ్యమున శత్రుస్థావరముపై దెబ్బతీసి చాల నష్టముల గలుగజేసెను.

మొజ్జకు ప్రదేశములో శత్రువు టాంకులతో పడాతులతో రాగా వెనుకకుపెట్టిరి. 8 టాంకులు ధ్వంసముచేయబడెను. శత్రు పదాతిదళమును హతమార్చిరి. మరియొక ప్రాంతమున జర్మనులు దాడిపై దాడిజరుపగా చాల నష్టములతో వెనుకకుబోయిరి.

టిమొషెంకో యుద్ధతి

స్టాలిన్గ్రాడులో ఘోర యుద్ధము జరుగుచుండగా పట్నం వాయవ్యంలో జర్మను వామదళంమీద టిమొషెంకో తీవ్రమైన యుద్ధతితోపోయి పోరాడుచున్నట్లును, ఎదురుదాడి తీవ్రముగ నున్నను ఎదుర్కొనుచున్నట్లును స్టాకుహోం వార్త తెలుపుచున్నది. పట్టణ వాయవ్య బహిఃప్రదేశములందున్న పారిశ్రామిక స్థావరములచుట్టును పెద్దయుద్ధము జరుగుచున్నది. అక్కడే జర్మనులు యెక్కువ సైన్యముల జేర్చుచున్నారు. కొన్నిచోట్లనుండి సోవియటు సేనలు వెనుకకు నెట్టిరి. అయినా రష్యనులు యితర స్థలములలో యెదురుదాడుల జరిపి గెలుచుచుండిరి. స్టాలిన్గ్రాడు దక్షిణంగా రష్యనులు ఒకగ్రామమును పట్టుకొనిరి. మొజ్జకు ప్రదేశంలో జర్మనులు 250 టాంకులతో ప్రథమంలో కొన్ని విజయముల సంపాదించిరి. కాని రష్యనులు ఎదురుదాడులను జరిపి పూర్వపు పరిస్థితినే నిల్పుకొనిరి. అక్కడ మెరుకునదికి దక్షిణంగా ఒకచోట సెప్టెంబరు ప్రారంభంలోనే ఒక స్థావరాన్ని నిర్మించుకున్నా యేమన్నీ విజయాభివృద్ధిని గాంచలేదు.

నగరములో ఒకచోట శత్రుసేన 700 మందిని కోల్పోయి వెనుకంజ వేసినట్లును నగరమున కుత్తరమున కొన్ని క్రొత్తస్థలములు పట్టుపడినట్లును రష్యను ప్రకటన లొకలదు.

మాస్కో, అక్టోబరు 8:—

కాకసస్‌లో మాజ్డాకు ప్రదేశము మీదుగా గ్రాజ్నీ పెట్రోలుగనుల వంకకు పోవుటకు శత్రువు చిట్ట చివ్వరి సారి గొప్ప యత్నమును ప్రారంభించినట్లున్నది.

లెనిన్గ్రాడు రంగంలో గొప్పయుద్ధము శత్రువుకు విశేషనష్టముతో ప్రారంభమైనట్లు రష్యను రేడియో తెలిపెను.

జపానుయుద్ధనౌకలకు దెబ్బ

సాలమన్‌లలో మిత్రసేనల పురోగమనం

లండన్, అక్టోబరు 3:—

పసిఫిక్ సముద్ర రంగములందలి మిత్రమండలి సైనికకార్యాలయమువారి రిటులు ప్రకటించిరి:

సాలమన్ దీవులలో బూయిన్ రేవుపై మిత్రవిమానములు నిన్న దాడిసాగించి అచటి విమానాశ్రయము లన్నిటిపైనను చాల బాంబులను వర్షించినవి. బూకాదీవియందొక విమానాశ్రయముపైన గూడ బాంబులు వేయబడెను. కాని ఈరెండు చోట్లనుగూడ ఫలితములను కనిపెట్టుటకు వీలులేకపోయెను. రేబాల్ రేవుపైనగూడ, అమెరికను "ఆకాశదుర్గ" విమానములు దాడిసాగించి చాల బాంబులు వేసెను. వీనిలో నొక పెద్ద బాంబు, రేవులోనున్న ఒక జపానుక్రూయిజరు (యుద్ధనౌక) పైన సూటిగా పడినటులు తెలియుచున్నది.

రేబాలులో శత్రునౌకలపై బాంబులు

రేబాలురేవునందు, 15000 టన్నుల సైనిక రవాణానౌక ఒకటియు 7000 టన్నుల నౌక యొకటియు మరియొక నౌకయుగూడ బాంబుదెబ్బలకు గురియైనటుల తెలియుచున్నది. మొదటి రెండునౌకలపైనను చాల మంటలలేచెను.

రేబాలు రేవువద్ద ఒక విమానాశ్రయముపై గూడ బాంబులు వేయబడెను. ఈ దాడి సమయమున, జపానీయులు క్రిందినుండి, విమానవిధ్వంసక శతఘ్నులనుండి తీవ్రమగు గుండ్లను విరజిమ్ముచు ప్రతిఘటించిరి. అయినను మనవిమానము లన్నియు సురక్షితముగ తమ సెలవులకు వచ్చిచేరెను.

మైరోపీవంతెన పడగొట్టబడెను

మిత్రమండలి విమానములలో మరికొన్ని మైరోపీలోయపద్ద "ఇనుపత్రాటివంతెన"ను యెదిర్చి చాల బాంబుల వర్షించెను. యీ దాడివలన వంతెన యించుమించు పూర్తిగ ధ్వంసమొనర్చబడెను.

న్యూ గినీలో శత్రువులం వెనుకకు పోవుచుండుట

ఒవెన్ స్టాన్లీ రంగమున (న్యూగినీ) మన అగ్రసేనలు ఇంకను ముందునకుచొచ్చుకొనిపోవుచు "మెనారి" అను గ్రామమును దాటెను. కాని శత్రుదళములజాడ యెక్కడను కనుపింపలేదు. ఈసేనలకు సహాయముగ జనుచున్న మిత్రవిమానములు శత్రువులస్థైరహదారులపై మరఫిరంగిగుండ్లను, బాంబులను వర్షించి చాలవరకు నష్టపరచెను.

రాయిటరు విశేషరి యిటుల తెలుపుచున్నాడు: మెనారీప్రాంతమును కాపాడుకొనుటకు జపానుసేనలు ఏవిధముగను ప్రయత్నింపలేదు. ఆస్ట్రేలియా సేనలు బయలుదేరిన ఐరిబై విప్రదేశమునకు మెనారీ 16 మైళ్ల మారమున నున్నది.

అల్యూషియను దీవులు

ఆండ్రియోనోసు ద్వీపసమూహ ఆక్రమణ

అమెరికనుసేనల నిర్నిరోధచర్య

వాషింగ్టను, అక్టోబర్ 3:—

అల్యూషియను దీవులలో ఆండ్రియోనోసు ద్వీపసమూహమునందలి స్థావరములను అమెరికను సేనలు ఆక్రమించినట్లు నౌకాశాఖ ప్రకటించుచున్నది. ఈ ఆక్రమణలో అమెరికాసైనికులకు నౌకాదళమును తోడ్పడెను. శత్రునిరోధ మేమియును గలుగలేదు. ఈ దీవుల లోని విమాన శ్రయముల నుండి విమానదళము పని చేయుచున్నది. సెప్టెంబరు 29 న కిస్కాకు వాయవ్యంగా శత్రువు సరుకుపడవపై రెండోసారి మన విమానములు బాంబుదెబ్బ గొట్టెను. శత్రునిరోధము లేదు. ఆపడను వదిలేసినట్లుగా ఉన్నది. సెప్టెంబరు 30 న విమాన విధ్వంసకచర్యలు జరుగుతున్న కిస్కావద్ద బార్స్టూరులో (పశ్చిమ అల్యూషియన్లలో జపాను స్థావరము) నున్న శత్రువుపడవపై బాంబులను వేసిరి. రెండుదెబ్బలతో శత్రువుసరకుపడవ నిప్పంటుకొనెను. శత్రువు మకాములపై బాంబులు వేయబడెను. అనేకచోట్ల మంటలు లేచెను. మనవిమానము లన్నియును తిరిగివచ్చెను.

ఇప్పుడాక్రమించిన ఆండ్రియోనసు ద్వీపసమూహమును ఆండ్రియోనొస్కీ, రియానోయిస్కీ దీవులని పిలిచేవారు. ఇవి అల్యూషియను దీవుల వరుసలో మధ్య ఘమారు ఆగుదీవులుగా ఉన్నవి. ఈ దీవులు వచ్చి రేవువద్దనున్న అమెరికా స్థావరానికి, జపాను ఆక్రమణలో పశ్చిమ ప్రాంతమున ఉన్న అల్యూషియన్సు అట్టూ ద్వీపానికి మధ్యలో సమదూరంలో ఉన్నవి.

అమెరికనుస్త్రీ భారతీయ డాక్టరును వెండ్లాడుట

న్యూయార్కు, అక్టోబరు 3:—

న్యూయార్కులో యీరాత్రి మహాత్మా గాంధి జన్మదినము కొనియాడుటకు జరిగిన విందు, హోరియోట్ హోమువల్ అనుకన్య వివాహపు విందుగాకూడా పరిణమించెను. అమెరికను కాలేజి విద్యార్థినియైన యీకన్య భారతీయ రచయితయు, శిక్షకురు అయిన డా॥ హరిదాస్ టి. ముజందారుగారిని యీరోజున వెండ్లాడెను.

మిత్రమండలి విజృంభణము

దూరప్రాచ్యమున రెండవరంగం వంటిది

చుంకింగులో వెండలువిల్కి ప్రకటన

విల్కికి చాంగ్ కైషేక్ స్వాగతము

చుంకింగు, అక్టోబరు 4:—

నిన్నటిదినం వెండలువిల్కిగారు చుంకింగులో ఈ క్రింది ప్రకటన గావించిరి: ఆసియాఖండమునందలి యుద్ధములలో మిత్రమండలిసేనలు విజృంభించి శత్రుసేనల నెదిరించుట అవసరమని నా అభిప్రాయము. రెండవ రంగం ప్రారంభించుట ఎంత అవసరమో దూరప్రాచ్యమున్న మిత్రమండలి విజృంభణ కూడ అంత అవసరమని నాకు తోచుచున్నది.

బొంబాయి, అక్టోబరు 3:—

చైనాలో వివిధరాష్ట్రముల ప్రధాననగరముల స్వాగతము సంగ్రహించి వెండలు విల్కిగారు చుంకింగుచేరిరి. మొదటి దినం విల్కిగారు జెనరలు చియాంగ్ కైషేకును, సైనికాధికారులు డాక్టర్ హెచ్. హెచ్. కంగ్, జెనరలు హోయిన్ చింగుగార్లను అధ్యక్షుడు లిన్ సెనుగారిని కలుసుకొని మాట్లాడిరి. నేటిదినం విల్కిగారు అధ్యక్షుడు లిన్సెను అతిథిగ నున్నారు.

చాంగ్ కైషేకు స్వాగతము

శనివారంరాత్రి చాంగ్ కైషేక్‌గారు వారి సతి, వెండలు విల్కిగారికి గొప్ప విందొసగిరి.

విందుసందర్భమున చాంగ్ కైషేక్‌గారు విల్కిగారికి స్వాగత మొసగుచు ఇట్లు చెప్పిరి:—

చైనాప్రజల ఆశయములను స్పష్టముగ గ్రహించి వారిపట్ల స్నేహభావముగల విల్కిగారికి స్వాగతమొసగ అవకాశము కలిగినందులకు సంతసించుచున్నాను. చైనాకు అన్నివిధముల సహాయము చేయవలయునని వీరు అమెరికాలో జరిపిన ప్రచారము ఫలితముగ చైనా అమెరికాలకు సన్నిహితసంబంధం ఏర్పడినది.

చైనాప్రజల సంకల్పం

దౌర్జన్యమును ప్రతిఘటించి ప్రపంచమున సుస్థిరమగు శాంతిని స్థాపించుసందర్భమున న్యాయమునకు కట్టుబడినవారు పెక్కుకష్టములను అనుభవింపక తప్పదు. కడచిన 5 సంవత్సరములలో జపానువారు చైనాలో జరిపిన దురాగతములను విల్కిగారు స్వయముగ చూడగలరు. సాటిలేనికష్టముల ననుభవించుచున్నను చైనాప్రజలు యుద్ధము సాగించి విజయము గాంచుటకై దృఢసంకల్పము గావించుకొనియున్నారు. విజయసంపాదనకై అమెరికాప్రజలు, ప్రభుత్వము యుద్ధకార్యములను ఏవిధముగ సాగించుచున్నారో విల్కిగారు తెలిపెదరని నమ్ముచున్నాను. అమెరికా ఆదర్శము

(4-వ పేజి చూడుడు)

స్వయం నిర్ణయాధికారం

మహమ్మదీయుల హక్కు

సర్ సికందర్ ప్రకటన

క్రిప్సు సూచనలకు ఆమోదము

ఫిరోజ్‌పూరు, అక్టోబరు 3:—

"మహమ్మదీయులు స్వయంనిర్ణయాధికారము కోరుచో ఆకోర్కెలను ప్రతిఘటించి యేపార్టీవారును భారతదేశమంతటి యొక్క రాజకీయాభివృద్ధి నరికట్టుట వివేకముకాదు. మహమ్మదీయ సంఘము కంటె చిన్న సంఘమేదైనను స్వయంనిర్ణయాధికారము కోరి, ఆకోర్కె నంగీకరించుటకల్ల మనము అందరికి శీఘ్రముగా రాజకీయ స్వాతంత్ర్యము చేకూర్చగలుగుచో, అట్టిసంఘమునకుస్వయంనిర్ణయాధికార మొసంగుటకు నేను వ్యక్తపరముగా నంగీకరింతును." అని యిచ్చట నేడు జాతీయయుద్ధరంగసభలో (నేషనల్ వార్ ఫ్రంటు) నుపన్యసించుచు పంజాబు ప్రధాని సర్ సికందర్ హయత్ ఖానుగారు చెప్పిరి.

జిల్లాయుద్ధసహకారబోర్డు, జిల్లాసైనికబోర్డు, జిల్లాబోర్డు, స్థానికమునిసిపల్ కమిటీ, జిల్లా పరపతిసంఘములు సమష్టిగా నొసంగిన ఆహ్వానపత్రమునకు ప్రత్యుత్తర మొసంగుచు సర్ సికందర్ గారీమాటలు చెప్పిరి.

క్రిప్సు సూచనలకు ఆమోదము

రాజ్యాంగ సమస్యవిషయమై ప్రస్తావించుచు, సర్ సికందర్ గారిట్లు చెప్పిరి.

భారతదేశమునకు సంపూర్ణస్వాతంత్ర్య మొసంగెదమనియు, భారతీయులచే నెన్నుకొనబడిన ప్రతినిధులు భారతరాజ్యాంగ విధానమును తయారుచేసుకొనవచ్చుననియు క్రిప్సుసూచనలు నిశ్చితమైన గారంటీ నొసంగెను. క్రిప్సురాయబారముల యనంతరము గూడ బ్రిటిష్ ప్రభుత్వప్రతినిధులు యిట్టి గారంటీ నొసంగియుండిరి. భారతయూనియనులో చేరుటకు, లేదా చేరకుండుటకు త్రోవ తాము మూచుకొనుటకు గూడ రాష్ట్రములకు స్వాతంత్ర్య మొసంగబడెను. అందరికి స్వాతంత్ర్యము కోరువారికి క్రిప్సు సూచనలు సంతృప్తికరముగానే యుండును. తమకు స్వాతంత్ర్యము, ఇతరులకు బానిసత్వము కోరువారికి మాత్రమవి అంగీకారముగా నుండక పోవచ్చును. మహమ్మదీయులు కోరుచున్న స్వయం నిర్ణయాధికారమును ప్రతిఘటించి ఏ పార్టీవారైనను సరే భారతదేశమంతటి రాజకీయాభివృద్ధి నరికట్టుట చాల అవివేకము సత్వర స్వాతంత్ర్య లబ్ధి కవసరమగుచో ఎంత చిన్న సంఘమునకైనను సరే నేను మనః పూర్వకముగా స్వయం నిర్ణయాధికారము నొసంగుదును." (అ. ప్రె.)

పెషావరు ఎక్స్‌ప్రెసుకు ప్రమాదం

12 గురు మరణించిరి

30 మందికి గాయాలు

బొంబాయి, అక్టోబరు 3:—

బొంబాయినుండి శుక్రవారంరాత్రి 9-30 గంటలకు బయల్దేరిన డౌనుపెషావరు ఎక్స్‌ప్రెసు బొంబాయి భుసావల్ రైలుమార్గమున నాలిస్గాన్ అనుస్టేషనువద్ద ఉదయం 4 గంట లపుడు ఇంజను, కొన్నిపెట్టెలు పట్టాలుతొలగి ప్రమాదం సంభవించెననియు, 12 గురు మరణించినట్లును 30 మంది గాయాలు కలిగినట్లును సమాచారం తెలిసినది. రైల్వే అధికారులు ఆచోటికి వెళ్లిరి. (అ. ప్రె.)

న్యూఢిల్లీ, అక్టోబరు 3:—

ప్రభుత్వమువారు వార్తా సంఘాలు, రిపోర్టు విలేఖరులు యిచ్చే కాంగ్రెసు ఉద్యమానికి సంబంధించిన వార్తలు తప్ప మరే వార్తలు ప్రచురింపరాదని ఆగస్టు 8 వ తేదిని కేంద్ర ప్రభుత్వము జారీచేసిన ఉత్తరవులు లీహారు అజ్మీరు మెర్వారులో కేంద్ర ప్రభుత్వ మిపుడు రద్దు చేసెను. (అ. ప్రె.)

"చార్‌మినార్" పాలిషు మిక్కిలిప్రశస్తమైనది

FRENCH POLISH FOR POLISHING FURNITURE MADE FROM DENTURED SPIRIT

SIMPLEX CHARMINAR BRAND TRADE MARK

REGD. MANUFACTURED BY E. P. CO. SIMPLEX CO.

నైజాము డొమినియనులకు సోల్ ఏజంట్లు

నైజాం ట్రేడింగ్ ఏజన్సీస్, 61, జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాద్.

అత్యంత ఆరోగ్యమైన కేశముల సౌంపు

మీ కేశములే మీకు అందము. కేశాలంకారములో అర్ధరాచేసిన మీకది లోటగును...నిడుపాటి దట్టమైన కురులుగల ఇతర బాలికలను జూచి మీరు అసూయపడనక్కరలేదు...కామినియా నూనె సీసా కొనడానికి అర్థరిచ్చి అదిచేయు మహత్తరమైన కార్యమును చూడుడు...అది గొప్ప ఆరోగ్యమయిన కేశాలంకారిణి. వెల సీసా ఒకటికి రూ. 1/- 3 సీసాలు రూ. 2-10-0

వి. పి. ఛార్జీలు వేరు. ¼ అణా టికిట పంపిన శాంపిలు పంపబడును.

ఓట్టో దిల్బహార్ (రిజిస్టర్డు)

ప్రపంచములో శ్రేష్ఠమైన సుగంధములలో నొకటి. ఈ ఎసెన్సుకై మీ సుగంధద్రవ్యముల దుకాణములో నడుగుడు. ఒక్కచుక్క మీచేతి రుమాలు పైనంచి ఆహ్లాదకరమైన పరిమళమును దినములకొలది అనుభవింపుడు. నిజముగా అదొక కనికట్టు. సుగంధములో ఇంద్రజాలము "ఓట్టో దిల్బహార్".

నేడే ఒక సీసా వాడుడు. డ్రాం ఒక్కటికి అణాలు 12, ¼ ఔన్సు సీసా రూ. 1-4-0, సెంటెడ్ కార్డులు డజను అణాలు 10, వి. పి. ఖర్చులు వేరు. 2 అణాల స్టాంపులు పంపుచో శాంపిలు పంపబడును.

సోల్ ఏజంట్లు:—

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి 2.

ఉచితము
"పెరల్ బ్యూటీ"
ప్రపంచములో 8 వ వింత

అనవసరమైన వెంట్రుకలను శాశ్వతముగా పోగొట్టుకొనుటకు మాసిపలైన మందు "పెరల్ బ్యూటీ" వాడండి. అది పని చేయనిచో ఖరీదు వాపసు. పెరల్ బ్యూటీ కొన్న ప్రతివారికి రు 1/8/- విలువగల, న్యూగోల్డు ఫ్యాన్సీ గాజులు ఒకజత పంపబడును. వెల బుడ్డి 1-టికి రు 2/- మూడు బుడ్లు రు 5/- పోస్టేజి ఉచితము.

BRAHMAPUTRA AUSHADHALAYA, Halka No. 34, Lahore. (A. P. M.)

నెలకు రూ 500 లు
సంపాదించుకోండి.

మా బ్రేజిల్ న్యూగోల్డు, దాని ఆభరణముల ఏజన్సీకి వ్రాసుకోండి. నెలకు రు. 500 గణించవచ్చును. ఈబంగారం కాంతి, వర్ణం, మాసిపోదు. గీటురాతిపై సవరం బంగారంవలె గీటుపడుతుంది. అసలు బంగారంతో కలుస్తుంది. దానివర్ణం చాలాకాలంవరకు వుంటుంది. ఒక జత చెవిపోగులు, 2 జతల గాజులు, 2 త్రాత్తరకపు ఉంగరాలు, 6 తులాల బ్రేజిల్ న్యూగోల్డు శాంపిలుగా పంపబడును. పూర్తి క్యాటలాగు ఏజన్సీ మరతులు ఉచితము.

FANCY NEW GOLD WORKS, Halka No. 34, Lahore. (A. P. M.)

పత్తికొండలో విపరీతధ్వని

(స్వకీయవిలేఖరి)

పత్తికొండ, సెప్టెంబరు 28:- 25-9-42 తేదీన సాయంత్రం సుమారు 3½ గంటలసమయమున హోసూరిలో నేలలోపల గాఢమైన ఉరుము ధ్వని గల్గి ఇండ్లలో మిద్దెమండి మన్నురాలినట్లును, జనులు ధ్వనినివిని భీతినొందినట్లు వార్తవచ్చినది. ఈధ్వనిపత్తికొండపెద్దహుత్తి రాతనమున్నగ్రామాదులలోకూడ గల్గినట్లు ఆ ధ్వనిని వినిన ప్రజలు తెల్పుచున్నారు. ఆధ్వని యేదైనది తెలియదు. కొందరు నేల ఉరుము అని కొందరు చెప్పుచున్నారు. పెద్దహుత్తిలో జనులు కదలినట్లయినదట.

అయ్యంకి వెంకటరమణయ్య గారికి సన్మానం

పి. కొండారెడ్డిగారు యిట్లు వ్రాయుచున్నారు:— గుంటూరులో యీ నెల ప్రారంభము నందు ఆంధ్ర గ్రంథాలయ సేవకులు సభచేసి అయ్యంకి వెంకటరమణయ్యగారిని గౌరవించుటకు, వారి కోసద్గ్రంథము బహూకరించుటకు తీర్మానించిరి.

విద్యావంతులు, విజ్ఞాన సాహిత్య శాస్త్ర విషయములందు వ్యాసములు వ్రాసి 1-11-42 తేదీలోగా పి. కోదండరెడ్డి, ఆంధ్రవిశ్వవిద్యాలయ గ్రంథాలయం, గుంటూరు అను పై విలాసమునకు పంపవలెను.

ఆంధ్రదేశ వార్తలు

గుడివాడ

సెప్టెంబరు 25:—గుడివాడలో సరస్వతి నవరాత్ర్యుత్సవములు స్థానిక విజ్ఞానమండలి యాజమాన్యమున ఆశ్వయుజ శు॥ పాడ్యమి మొదలు పరవిద్యాశ్రమములో జరుపుటకు ఏర్పాట్లు చురుకుగ జరుగుచున్నవి. కవిత్రయము, పోతన శ్రీనాథులు—రెడ్డిరాజులయుగము, పురాణయుగము, ప్రబంధయుగము—విజయనగరం, తంజావూరు సామ్రాజ్యములు, వర్తమాన యుగము మొదలగువిభాగముల గూర్చి కవిశేఖరులు, చరిత్రకారులు ప్రత్యేకోపన్యాసము లొసంగెదరు. ఈ అపూర్వ సాహిత్య నవరాత్రులందు కవివర్యులు, విమర్శకాగ్రేసరులు పాల్గొనగోరుచు మండలివారు విజ్ఞప్తి గావించుచున్నారు. (స్వ. వి.)

వెంకటగిరి

సెప్టెంబరు 25:-స్థానిక యువజన సంఘమునకు శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షులుగను, బీరం రామనాథం, పి. నారాయణస్వామిగార్లు కార్యదర్శులుగను ఎన్నుకోబడిరి. (బ. వి.)

ఆత్మకూరు

సెప్టెంబరు 25:—ఆత్మకూరు తాలూకా యువజన సంఘమునకు గుండాల రమణారెడ్డిగారు అధ్యక్షులుగను, ఇందూరు యానాది రెడ్డిగారు కార్యదర్శిగను, చిన్న వెంకటకృష్ణయ్యగారు కోశాధికారిగను, మరికొందరు కార్యవర్గసభ్యులుగను ఎన్నుకోబడిరి. (బ. వి.)

జమ్మలమడుగు

కడప, సెప్టెంబరు 27:—

జమ్మలమడుగు సబ్‌డివిజనల్ మేజిస్ట్రీటుగా రైనధార్ లెస్ జాన్ గారు ప్రొద్దుటూరు టవున్ వాస్తవ్యులైన జి. చిన్నసుబ్బయ్యగారు జిల్లాకలెక్టరుగా నియమించిన రీతిగా రు 5-2-0కు అమ్ముటకు మారుగా రు 6-8-0కు ఒక కరిసన్ టిన్నును విక్రయించినందులకు ఇండియా రక్షణచట్టము 81 (4) (డి) సెక్షనుక్రింద రు 200/- జులుమానా విధించిరి. జులుమానా చెల్లింపనిచో 4 నెలల కఠినశిక్ష యొసగిరి.

కాకినాడ

కాకినాడ, సెప్టెంబరు 28:—

బర్మా రక్షణార్థుల సహాయం నిమిత్తం ఒక సంఘాన్ని ఏర్పరచటానికి జిల్లా లేబరు ఆఫీసరు అధ్యక్షతను కలెక్టరు ఆఫీసులో 19 వ తేదీన బర్మా రక్షణార్థులసభ జరిగింది. జిల్లాలోని ఆయాప్రాంతాలలో తాత్కాలికంగ రక్షణార్థులకు ఆశ్రయమిచ్చి తిండిపెట్టి ఆదరించే శిబిరాలు స్థాపించాలనీ, సదరు సంఘానికి రూ 25,000 మంజూరు చేయించాలనీ, అనాథులను స్త్రీలకు, బాలురకు, సౌకర్యాలు కూర్చవలెననీ మొదలుగాగల కొన్ని తీర్మానాలు చేశారు. శ్రీ ఆర్. రాజారావుగారి అధ్యక్షతను ఒక సహాయక సంఘం స్థాపించబడింది. (స్వ. వి.)

బందరు

అక్టోబర్ 2:—

నేను బందరులో అభ్యాసవిమానదాడి జయప్రదంగా జరిగెను. చిచ్చుబాంబు తాడేపల్లి హనుమంతరావు ఫ్యాక్టరి సమీపమున వేయబడెను. 6 గురికి బూటుకంగాయాలు తగిలెను. వారికి ప్రథమచికిత్స యొసగబడెను. (స్వ. వి.)

మెడికలు రిజిస్ట్రేషను రుసుములహెచ్చింపు

మదరాసు మెడికలు రిజిస్ట్రేషను చట్టం (1914) సవరణ బిల్లు ప్రభుత్వమువారు ప్రకటించిరి. దీనిపై ఆక్షేపణలు గాని సూచనలుగాని చేయదలచినవారు ఆరోగ్యశాఖ కార్యదర్శికి 30-11-42 వ తేదీలోగా తెలుపుకోవచ్చును.

ఈ సవరణచట్టమునందలి ముఖ్య మగు మార్పు ఏమంటే, యీ చట్టము ప్రకారం వైద్యులుగ రిజిస్టరు కాదలచినవారు చెల్లింపవలసిన రుసుము రూ 15 నుండి 20 వరకు పెంచబడెను. మెడికలు కౌన్సిలుకి ముఖ్యమగు రాబడి యిదే కనుక రూ 15 చాలదని, రుసుము యిట్లు పెంచబడినదని కారణంగ తెలుపబడినది.

ఈ రాష్ట్రములో రిజిస్టరయిన వైద్యులు యింకో రాష్ట్రము పోతే అక్కడ రిజిస్ట్రేషనుకి రూ 5/- రుసుము గైకొనుచున్నారు. కనుక, పై రాష్ట్రమువారికి యీ రాష్ట్రములో గూడ అట్టే వసూలు చేయాలని నిశ్చయించబడెను. అదివరకు రిజిస్టరయిన వైద్యుడు క్రొత్త పేరుతో తిరిగి రిజిస్టరు కాదలచినచో అప్పుడుకూడ రూ 5 వసూలు చేయబడును.

కౌన్సిలు సభ్యుల ఎన్నిక విధానములో కొన్ని మార్పులు చేయబడినవి.

"వాగ్గేయకారరత్న" హరినాగభూషణంగారు
బందరు పౌరసన్మానము

(స్వకీయవిలేఖరి)

బందరు, సెప్టెంబరు 28:—

సంగీతవిద్యలో సుప్రసిద్ధప్రతిభాశాలులైత్యాగరాజచరిత్ర మున్నగు వారికథలరచించి గానముచేసిన విద్వత్కవులై, దివ్యనామ గానామృతాస్వాదనతత్పరులై, భావయుక్తార్థ ప్రవచనదక్షులైనట్టియు, వాగ్గేయకారరత్న బ్రహ్మశ్రీ హరినాగభూషణముగార్ని సన్మానించుటకు నిన్నసాయంకాలము బందరు పురమందిరమున గొప్పసభ రావుబహద్దరు శ్రీ వెడింబి హనుమంతరావు పంతులుగారి అధ్యక్షతను జరిగెను. పురమందిరము పౌరులతో క్రిక్కిరిసెను.

అధ్యక్షుని ప్రసంగం

సభప్రార్థనతో ప్రారంభమయ్యెను. అధ్యక్షులు తెమ్ తొలిపలుకులలో శ్రీహరి నాగభూషణంగారు గానవిద్యయందు చేసిన పరిశ్రమవల్ల గానవిద్యయందు అసమానులని ప్రతిష్ఠ సంపాదించుటయు, ఆధ్యాత్మిక సంబంధమే గాక, గానముద్వారా ఆధ్యాత్మిక జీవితమునకు మార్గమేర్పాటుచేసుకొని దైవచింతనమునకు గానమే ఆధారముచేసుకొని దేశములోని గొప్ప గాయకశిఖామణు లనిపించుకొనిగల్గిరని చెప్పిరి.

సన్మానసంఘకార్యదర్శి నివేదిక

తర్వాత సన్మానసంఘ కార్యదర్శి శ్రీ రాళ్లభండి వెంకటసీతారామశాస్త్రిగారు కార్యదర్శి నివేదికను చదివిరి. శ్రీ నాగభూషణంగారి సన్మానమునకు షుమారు రు. 3000 వసూలైనవనియు, ఈ మొత్తములో పెద్దమొత్తము రు 600 చిల్లర బ్రహ్మశ్రీ డి. వి. సుబ్బారావుగారు "వింధ్యరాణి" నాటకప్రదర్శనము, జరిపి విరాళముగా నిచ్చిరనియు ఈసొమ్ముతో మాగాణిభూమిని కొనుటకు నిశ్చయించబడెననియు నుడివిరి.

సన్మానము

తదనంతరము అధ్యక్షులు హిందూ సంప్రదాయమున శ్రీ నాగభూషణంగారికి ఉచితరీతిని విలువగల నూతనవస్త్రములు ఫలములు రొక్కము మున్నగువాటితో సన్మానించిరి. సన్మాన సంఘము తరపున కార్యదర్శి శ్రీ ఆర్. వి. సీతారామశాస్త్రిగారు సన్మానపత్రమును సమర్పించిరి.

ప్రశంసలు

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, కాటూరి వెంకటేశ్వరరావు, కంభంపాటి రామమూర్తి శాస్త్రి, విన్నకోట ఉదయభీమరాజు, నుడింబై కృష్ణమాచార్యులు, నోరి నాగభూషణంగార్లు వగైరాలు శ్రీ నాగభూషణముగారి గానవైపుణ్యమును గురించియు, ఆధ్యాత్మిక ప్రాభవమునుగురించి ఉపన్యసించిరి. ఆంధ్రమహాసభ ఉపాధ్యక్షులు శ్రీ మాచేపల్లి రామచంద్రకవిగారు ఉపన్యసించుచూ, ఆంధ్రకళల ప్రాముఖ్యతనశించినచనియు తమిళులతో పోటీచేయుటకు తగిన సంగీత విద్వాంసులు లేరనే కొరత శ్రీ నాగభూషణముగారు తీర్చిరనియు, బృందావనపురము సాహిత్యములోను, సంగీతములోను జరుపు కృషివల్ల ఆంధ్ర సాహిత్యము, సంగీతము మొదలగు కళలు నశించకయున్నవని తెలియుచున్నదనియు, సత్వరప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణము జరిగినఎడల ఆంధ్రకళలకు ప్రాధాన్యమువచ్చి వాటిని పోషించుటకు ఆంధ్రమహాసభవారు కంకణము కట్టినదనిచెప్పి ఆంధ్రు లందరి తరపునను, మహాసభ తరపునను శ్రీ నాగభూషణంగారికి ఆయురారోగ్యైశ్వర్యముల నివ్వవలెనని భగవంతుని ప్రార్థించిరి.

శ్రీ నాగభూషణంగారి కృతజ్ఞత

ఉపన్యాసకుటకును, సన్మాన సంఘమువారు సమర్పించిన సన్మాన పత్రమునకును జవాబిచ్చుచూ, శ్రీ నాగభూషణంగారు తమ ఎడల ఆంధ్రులు సహృదయముగా బృందావనపురవాసులు చూపిన ఆదరణకు కృతజ్ఞతావందనము లర్పించి, తాము అశక్తులయినప్పటికి ఆంధ్రదేశములోని ధార్మికులను జమీందారులు తమ కిచ్చు వార్షికములను తమస్థానే తమపుత్రులచే గానసభలుజర్పించి వార్షికముల నిచ్చుటకు ఏర్పాటుచేసినవారికి తమకృతజ్ఞతావందనము లర్పించిరి.

ఆశీర్వాదాలు

తరువాత శ్రీ శ్రీ విమలానంద భారతీ స్వాములవారు శ్రీ నాగభూషణము గారిని ఆశీర్వదించుచూ, గాయకశిఖామణులను పోషించుటకు పూర్వము రాజులు అగ్రహారములు నిచ్చుట యుండెడిది. ఈరోజున జరిగిన సన్మానము గొప్ప విశేషములోనిది గాదనియు, ఆంధ్రలోకములో యిట్టి మహాభాగునకు తగినరీతిని సన్మానము చేయవలయున్నదని చెప్పి, శ్రీ నాగభూషణముగారు సంగీతమును ఆధ్యాత్మికబ్రహ్మకములకు మార్గదర్శిగా యుండిన సమర్థులుగాన, అట్టి మహానుభావునకు పునర్జన్మ లేకుండ చేయవలెనని భగవంతుని ప్రార్థించిరి.

సభ ముగియగనే శ్రీయుతులు చిట్టాబాలకృష్ణశాస్త్రిగారు రాళ్లభండి వెంకటసీతారామశాస్త్రిగారు, పుచ్చా శివరామకృష్ణయ్యగారు దాతలకును, సభను జయప్రదముగా జరిపినందుకు పౌరులకు కృతజ్ఞతావందనము లర్పించుచూ సంధ్రున కొక నూలుపోగును సామెతగ శ్రీ నాగభూషణంగారికి సన్మానము జరుపబడినదనియు, ఆంధ్రలోకములోని ధార్మికులు యింకను శ్రీ నాగభూషణంగారికి సహాయపడి మరియొక గొప్ప సన్మానము చేయవలెనని ఆంధ్రులకు హెచ్చరిక చేయుచూ, యిందు విషయమై పత్రికా రచయితలు తమ సహకారమును లోగడవలెనే తప్పక చేయుదురని ఆశించిరి.

సభానంతరము, శ్రీ నాగభూషణముగారి పుత్రులు వారి శిష్యులు గాన సభ్యులు సన్మానసంఘ కృతజ్ఞత బడసిరి.

నాట్యకళ

భావప్రధానమైన సంగీతం
శ్రీ వ. వీరయ్యచౌదరిగారి ఉద్యమం

గానం నాదప్రధానమైనప్పటికీ, భాషకూ, దాని ననుసరించిన భావానికీ సంగీతంలో తావు లేకపోలేదు. కర్ణాటక సంగీతానికి చాలావరకు తెలుగుభాష ఆధారమైంది. తెలుగువాడైన త్యాగయ్యగారే గాక, ఆంధ్రేతరులనేకులు తెలుగుభాష నభ్యసించి, తెలుగులోనే కృతులను రచించారు. దక్షిణదేశాన్ని పాలించిన ఆంధ్రరాజులు సంగీతం, సాహిత్య కళాపోషకులై వుండటం ఇందుకొక కారణం కావచ్చు. దేశభాషలలో తెలుగుభాషయొక్క సౌకుమార్య మిందుకు మరొక హేతువైయుండవచ్చు. ఏమైతేనేమి, కర్ణాటక సంగీతపులత తెలుగుభాషా వృక్షమునకు పెనవేసుకొని పెరిగింది.

పూర్వకాలంలో దాక్షిణాత్యులను సంగీతవిద్వాంసులు ఉభయభాషలను అభ్యసించి వుండటంచేత తెలుగు కృతులను నిర్దుష్టంగా పాడగలవారై యుండేవారని మనం వూహించవచ్చు. కాని ఆదినములు గడచిపోయినవి.

జెమినీవారి 'నందనార్'లో ప్రధాన పాత్రధారి దండపాణి దేశికర్.

ఈకాలంలో దక్షిణదేశ విద్వాంసులు చేసే సంగీత కచేరీలలో పాట మాత్రం మిగిలింది. భాష నాశనమైంది. భాష లోపించినప్పుడు పాటకు భావం మృగ్యమే కదా. నేటి దాక్షిణాత్య విద్వాంసులు భాషాపాండిత్యమే కాదు. తెలుగుభాషతో సామాన్య పరిచయం కూడా లేనివారై. తెలుగు కీర్తనలను పాడే వారవటం చేత ఈ అభావ సంగీతం రచ్చకెక్కింది. గురుశిష్య పరంపరగా కర్ణాటక సంగీత సంప్రదాయాన్ని నిలవబెట్టినవారు అధికంగా అరవవారే అవటంచేత, పాడినేర్చిన మన ఆంధ్రసోదరులు కూడా చాలామంది అరవవారినే అనుకరించుచున్నారు.

కర్ణాటక సంగీతంలో సాహిత్యాన్ని పునరుద్ధరించవలెనంటే, సంగీతం భావప్రధానంగా ప్రదర్శించబడవలెనంటే భాషా విదులైన వారి సంస్కరణకు పూనుకోవాలి. అరవవిద్వాంసు లిప్పుడు తెలుగు భాష నభ్యసించి ఈ సంస్కరణకు పూనుకొంటారని ఆశించటం కొని పని. అందుచేత ఆంధ్రులే ఇందుకు సంకల్పించాలి. తెలుగు పాట పాడేటప్పుడు పాటలోని మాటలకు ప్రాముఖ్యం యివ్వాలి. సంగీతంలో ఎంత 'కసరతు' చేసినా భావ ప్రకటనకు అది భంగం కలగచెయ్యకుండా చూడాలి. అలాంటి సంస్కరణ వెంటనే జరగకపోతే త్యాగరాజాది మహనీయులు చేసిన కృషి యావత్తూ వ్యర్థమైపోతుంది.

ఈ భావములను దేశంలో ప్రచారంచేసి భావ ప్రధానమైన సంగీతాన్ని వ్యాపింపచేయటానికిగాను శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరిగారు ఇటీవల చెన్నపురి ఆంధ్రమహాసభయందు సంగీత ప్రదర్శనం చేశారు. శ్రీ బులుసు సాంబమూర్తిగారు, శ్రీ వీరయ్యచౌదరిగారి కృషిని ప్రశంసించారు. శ్రీ చౌదరిగారు ఆంధ్రదేశం అంతటా ఈ వుద్యమ ప్రచారం కొనసాగిస్తామనిన్నీ, మదరాసులోని ఆంధ్రులు తమకు ప్రోత్సాహమొసగి నందులకు కృతజ్ఞులననీ విన్నవించారు.

అమెరికాలో జీవితవ్యయము
విపరీతముగ వెరుగకుండుటకై రూజ్‌వెల్టు చర్య

ధరలు, జీతాలు, కూలీల నిర్ణయము

వాషింగటను, అక్టోబరు 3:—

సరకుల ధరలుపెరిగి తద్వారా జీవితవ్యయము అధికము కాకుండుటకై కాంగ్రెసు సభవారు ఆమోదించిన చట్టము ననుసరించి నేడే రూజ్‌వెల్టు అధ్యక్షుడు కొన్నిఉత్తరువులు ప్రకటించెను.

జీతాలు-కూలీలు

ఈ చట్టము ననుసరించి అన్ని వ్యవహారములు జరుపుటకు జేమ్స్ యఫ్. బైర్నెస్ గారు ప్రత్యేకోద్యోగిగ నియమింపబడిరి. సంయుక్తరాష్ట్రాలలో కార్మికుల కివ్వవలసిన కూలి పరిమాణం నిర్ణయించుచు మరియొక ఉత్తరువు ప్రకటింపబడినది. ఉద్యోగుల కివ్వబడవలసిన జీతముల నిర్ణయము కూడ ఈ ఉత్తరువులో గావింపబడినది. 1942 సం॥ జనవరి మొదలు సెప్టెంబరు 15 మధ్య యివ్వబడుచున్న జీతములకన్న యెక్కువ జీతము ఎవరికి ఇవ్వరాదనియు, పన్నులుపోను సంవత్సరమునకు 25 వేల డాలర్లకన్న ఎక్కువ జీతము ఎవరికి యివ్వబడకూడదనియు నిర్ణయింపబడినది.

సరకుల ధరలు

ఈ చట్టము ననుసరించి సరకుల ధరలు నిర్ణయించు అధికారము అధ్యక్షునకు యివ్వబడినది. న్యాయమగు విధమున వ్యవసాయపు పంటల ధరలను నిర్ణయించవలెనని రూజ్‌వెల్టుగారు ధరల నిర్ణయాధికారికి ఉత్తరువులొసగిరి. రాష్ట్రంలో ఇండ్లబాడుగలు పెరుగకుండునట్లుగను, అధికముగ పెరిగినచోట్ల తగ్గించుటకు తగు చర్య గైకొనవలయు ననికూడ రూజ్‌వెల్టుగారు ధరల నిర్ణయాధికారికి ఉత్తరువు లొసగిరి.

అధ్యక్షుని ప్రకటన

ఈ ఉత్తరువులు గావించు విషయమైన ఉద్దేశములను వివరించుచు రూజ్‌వెల్టుగారీ క్రింది ప్రకటన గావించిరి:—

ఆహారపదార్థముల ధరలనుకూడ నిర్ణయింపనేను నేడు ఉత్తరువు గావించితిని. జీవితవ్యయము విపరీతముగ పెరుగకూడదనియు, యుద్ధానంతరం ప్రజల ఆర్థికజీవితము తారుమారుకాకూడదను ఉద్దేశముతో ఈచర్య తీసికొనబడినది. కర్షకులు, కార్మికులు, గృహిణులు ఈ ఉత్తరువులను పూర్తిగ ఆమోదించెదరని నమ్ముచున్నాను.



పండుగ దినము.

గర్భసోల్ (రిజిష్టర్డు)



గర్భాశయ సంబంధమైన జబ్బుల కన్నిటికి శ్రేష్ఠమైన ఔషధము. వేలకొలది డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును తృప్తిగలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీనిగుణమును తెలుసుకొందురు. కెమిస్టు లందరివద్ద దొరకును.

విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA PHARMACY, TRICHUR.

youthful ENERGY



శుక్ర సంజీవని

జీవితంలో సుఖానికి, విజయానికి సాధకమైనది ధాతుపుష్టి. శరీరనునోదార్ఢ్యతలకు అదే మూలకందము. నిస్రహశక్తి లేక అవివేకంతో దురభ్యాసాలకు అలవాటుపడి యెందరు గృహస్థాశ్రమజీవితంలోని ఆనందాన్ని పొందలేక దీనులై వున్నారు? దేహంలోని నరాలు, ప్రత్యుత్పత్తికరయంత్రాలు చెడి దానివల్ల మనోశక్తి, కండరాల శక్తి తగ్గిపోతుంది. జీర్ణకోశము సరిగా పనిచేయదు. దానికి ఫలితంగా ఆమ్లము, అజీర్ణము తేకమలబద్ధము, మూత్రవ్యాధి, మత్తు, జ్ఞాపకశక్తి తక్కువగుట, తలదిమ్ము, చికాకు, అలసట, గుండెబలహీనత మొదలైనవి యేర్పడుతవి.

ధాతుపుష్టి తగ్గిపోయినప్పుడు శుక్రసంజీవని అమోఘమైన ఆయుర్వేదచికిత్స. అది ఔషధాహారము, త్వరగా గుణమిస్తుంది. అది ఔషధరూపకంగా జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది, నరాలను బలపరుస్తుంది, స్వప్నస్కలనాన్ని ఆపుతుంది. ఆహారరూపకంగా, అది సులభంగా జీర్ణమౌతుంది, (ప్రత్యేకంగా అష్టాంగలవణాలతో) క్రొత్త రక్తం పుట్టిస్తుంది, కండరాన్ని బలపరుస్తుంది, నుంజె బలపరుస్తుంది, వేయేల, శరీరాన్ని దృఢపర్చి, ధాతుపుష్టిని చేకూరుస్తుంది. ఆరోగ్యంగా నున్నవారు సంసారసౌఖ్యం కూలంకషంగా అనుభవించటానికి శుక్రసంజీవిని యెక్కువ ఉపకరిస్తుంది.

SUKRA PRODUCES POWER

శుక్రసంజీవన్ వెల రూ. 4/-

అష్టాంగలవణం వెల రూ. -/8/-

అధ్యక్ష - డాక్టర్ జోగేష్‌చంద్రఘోష్, యం. ఏ, ఆయుర్వేదశాస్త్రి, యఫ్. సి. యస్. (లండన్) యం. సి. యస్. (అమెరికా), లోగడ భగల్పూర్ కాలేజీలో రసాయన శాస్త్రోపాధ్యాయుడు.

ఉచితమైన ఔషధనిర్ణయ వివరాలకు వ్రాసుకోండి. కోరిన వారికి క్యాటలాగు పంపుతాము.

సాధనౌషధాలయ-ఢాకా-

పరిశుద్ధమైన అసలు ఆయుర్వేదౌషధములను తయారుచేయువారు. ఇండియాలోను విదేశములలోను అంతట బ్రాంచీలు యేజన్సీలు కలవు.
17-ఏ, బ్రాడ్వే, మద్రాసు: లక్కీర్ మహల్, మైసూరు.

ఆంధ్ర, దత్తమండలముల, వైజామ్సు డొమినియనులకు సోల్ యేజంట్లు:—
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీమార్టు, లేపల్లె, (గుంటూరుజిల్లా).
ప్రతిచోట యేజంట్లు కావలెను. మరతులకు వ్రాసికొనుడు.

దీనిని మీరు తప్పక చదువవలెను! ముఖ్య హెచ్చరిక!!

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

పాఠకులారా! నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యుడునుగాను, అయితే నా దుర్నడతల ఫలమును పొందవలసివచ్చెను. కెడునడతలచే రాత్రులయందు యింద్రియస్కలనమై తదుపు పుంస్త్వముకూడ పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. దినదినమునకు బలహీనుడనైతిని. హృదయమున అదురు, మూర్ఛ గలిగెను. రహస్యముగ వేలకొలది డాక్టరుల వద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. ఇటువంటి దురదృష్టమైన జీవితముకంటే, ప్రాణమును వదలుకొనుట మేలని తోచింది. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించుభాగ్యము నాకు గలిగినది. నామీద అతనికి కరుణ గలిగినది. నేను అతనికి నా దేహస్థితికి పూర్తిగా, విపరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, **నేవించుటకు ఒక మందును, వైపూతకు ఒక మందును** తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను, అట్టి మూలికలను తెచ్చి, అతని యెదుటనే పై రెండు మందులను తయారు చేసి ఉపయోగించుటకు మొదలు పెట్టితిని.

పాఠకులారా! దేవుడు సాక్షిగ చెప్పుతాను. 7 వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులును సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. అయినను మహాత్ముడు చెప్పినవిధముగ 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనుశక్తి గలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. ఈ మందును యింకను అనేకులకు యిచ్చి పరీక్షించుటచే దేహమునందు యౌవనము కలిగించుటకు యిది ఒక దివ్యౌషధమని ఋజువయ్యెను. జనుల మేలుకొరకు నే నీప్రకటన చేస్తాను. పుంసత్వమును గోలుపోయి, వేలకొలదిరూపాయలు ఖర్చుచేసి, గుణము పొందనివారి ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలెను.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు	రు. 3/-
పై పూతకు ఉపయోగించు తైలము ...	రు. 3/8/-

వీటియందు హానికలుగజేయు మందులు చేర్చలేదు. ముసలివారు ఉపయోగింపతగినది. ఆర్డరులను వెంటనే గమనించుటకు ఇంగ్లీషులో వ్రాయవలయును.

మెకన్సిక్ మేనేజరు, మద్రాసు. "నేను యీకంపెనీ వైద్యశాలకు వెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్, కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణము గలిగినది" వైద్యపండిత ఎ. డి. శర్మ ప్యాట్నా షరిఫ్. "దీనికి సరియైన మందు లోకములో లేనేలేదు." "హకీమ్ ఎ. హెచ్. కాన్ జహంగిర్‌బాద్" ఆశ్చర్యము గలిగించు గుణము యీ మందులో యున్నది. కొనియాడుటకు వీలులేదు. డాక్టరు వి. యన్. చాయరావు మదరాసు. "నరములు బలహీనతవల్ల నావద్దకు వచ్చినవారికి రెజువనేషన్ మాత్రలను యిచ్చితిని. దీనివే గుణము గలిగెను. రోగపీడితులు పూర్తిగ తృప్తిచెందిరని యిందుమూలముగా తెలియజేయుచున్నాను."

గ్యారంటీ:— ఈ మందువే మీకు గుణము గలుగనిచో మందుధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసుచేసెదరు.

ముఖ్య గమనింపు:—నరములబలహీనత, నపుంసకత్వము, మొదలగు వ్యాధులకే ఉపయోగింపదగినది. మేహవ్యాధులకు ఉపయోగింపవచ్చును. మంచిరక్తమును అభివృద్ధిపరచును.

విపరములకు, Manager,

DARUL - SHAFA GOLIAN (REGD.) A. P. M.
BATALA, PUNJAB.

దరుల్ - షాఫా గొలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

జనరల్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.

హెడ్డాఫీసు:—అజ్మీరు. స్థాపితం. 1907.

ఇంకొక సంవత్సరపు పురోభివృద్ధి
ప్రజా విశ్వాసమును
బలపరుస్తున్నది

ఆస్తులు ..... ఒకకోటి రూపాయాలకు మించినది
అమలులోనున్న వ్యాపారం రు. 4½ కోట్లు
చెల్లించిన క్లెయిములు రు. 80 లక్షలు
అదనముగా చెల్లింప నక్కరలేకుండానే, మా పాలసీలు, సివిలియనులకు యుద్ధాపాయాలనుంచి రక్షణయిచ్చును.

అధికముగా బోనస్ యిచ్చేవాటిలో
నొకటి
యావజ్జీవిత పాలసీలకు 22½%–18% ఎండోమెంటు
ఖర్చుల దామాయిషా 26.5%

ఆకర్షణీయమైన క్రొత్త స్కీములు
ఇన్సూరెన్సును హెచ్చుచేయుట
ఒక గొప్ప సదుపాయం

సామర్థ్యం పలుకుబడిగలవారు మంచి వరుమానము మీద పనిచేయుటానికి దేశం అంతటా అవకాశాలున్నవి.

వివరాలకు యీ దిగువ అడ్రసుకు వ్రాసుకోండి:—

బ్రాంచి మానేజరు: బ్రాంచి మానేజరు: బ్రహ్మదత్తగారు,
33, నార్త్ చిత్రస్ట్రీట్, (మద్రాసు, బెంగుళూరు), బి. ఎస్. సి., ఎల్. ఎల్. బి.,
మధురై. 3, రోడ్డు, రామరాజపేట, ఎఫ్. ఎస్. ఎస్. (లండన్.)
బెంగుళూరు సిటీ. జనరల్ మేనేజరు, అజ్మీర్.

చీఫ్ ఏజంటు, ప్రమోనాద రోడ్డు, తిరుచినాపల్లి కంటోన్‌మెంటు.

అర్డనైజింగ్ సెక్రెటరీ, అర్డనైజరు,
హుబ్లీ అండ్ నెల్లూరు. 15వ, తేరుపిడి, బళ్లారి.



చాలా శ్రేష్టమైన శేయాకును అనుభవశీలమైన ఉత్తమరీతిని తయారు చేయుటవల్ల నర్సూస్ టీకి అంతటి ఉత్కృష్టమైన రుచి యేర్పడుతుంది.
ఇక నర్సూస్ కాఫీ.—సూర్యరశ్మిలో బాగా పండిన—మంచి తరహా బెర్రీలనే యిందుకు యేరెదరు; తరువాత చక్కగ వేయించి మీరెంతో అభిలషించు ఆ ఆత్యుత్తమమైన రుచి విప్పుటకు అవసరమైన పద్ధతిని పొదిగావింపబడును.

నరూస్

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
హెడ్డాఫీస్, సేలం.

MNK.9.TG.

ఈ శ్వరుని
గనారీ క్వెల్
అన్ని సెగలను తగ్గించును.
24 గంటలలో గుణము.
పత్యం లేదు.
నకలు మందులు చూచి మోసపోకుడు.
"ఈ శ్వరుని" మరువకుడు.
రత్నపురుషలేహ్యం
నూరుసంవత్సరములనుండి
ప్రసిద్ధికెక్కినది.
బలము, రక్తము, వీర్యవృద్ధి చేయును.
అన్నిషాపులలో దొరకును.
ఈశ్వర ఫార్మసీ. పి. బి. 127. మద్రాసు.

ఈవారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

అక్టోబరు 5 వ తేదీ మొ॥ 11 వ తేదీ వరకు వారఫలితాలు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారవచ్చునుగాన ప్రమాణములుగ పెంచరాదు.]

గ్రహస్థితి

రవి, కుజ, బుధ, శుక్రులు, (కన్య), గురువు(7 నుండి కర్కాటకం) శని, (వృశ్చికం) చంద్రుడు (కటక, సింహ, కన్య, తులలు).

10 వ తేది పంచగ్రహకూటం 6 వ తేది ఉ. గం॥ 7 లకు రవి, కుజ సమాంశ. 11 వ తేదీ ఉ. గం॥ 10½ లకు రవి, బుధ సమాంశ.

ధరలు

పట్టు, ఉన్ని, ప్రత్తి, (బ్రోచి)

పట్టు నిలచియుండును. ఉన్ని 5% వరకు హెచ్చును. ప్రత్తి ధరలు ఒడుదుడుకుగ నుండుటచే జాగ్రత్త అవసరము. 9, 10 తేదులలో కొని పై వారములో అమ్ముట లాభకరము.

బంగారు - వెండి

వ్యాపారము హెచ్చును. బంగారు, వెండి ధరలు స్వల్పముగ తగ్గును.

వాటాలు

షేరు మార్కెటు చలామణి హెచ్చును. పై వారాంతములో పుగ అమ్ముట మంచిది.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్లుధాన్యములు (పప్పు మొ॥) క్రిందటి వారమునకన్న తగ్గును. ఇతర ధాన్యములు నిలచియుండును. నూనెధాన్యములు (అవిశెలు వేరుశనగ మొ॥) 2% వరకు హెచ్చును. మధుర పదార్థములు కొంచెము హెచ్చును.

వర్షము

పలు ప్రదేశముల మేఘములు గర్జించును. తగినంతవర్షము కురియదు.

లగ్నఫలములు

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం.)

మేషం

ఈ వారంలో 6, 7 వ తేదీలలో తాత్కాలిక ఆటంకములు ఏర్పడినా కుటుంబ, సామాజిక, వృత్తి, వ్యాపార వ్యవహారాలను నైపుణ్యంతో సాధించకలుగుతారు. ఓర్పు హెచ్చుతుంది. మీ నడవడి ప్రతికక్షులను నిస్తేజపరుస్తుంది. డబ్బుచలామణి, పలుకుబడి హెచ్చేసూచన లున్నవి. ప్రయాణం వారాంతంలో కాని సాగదు. క్రొత్తవారిని నమ్మకండి. స్పెక్యులేషన్ వద్దు.

9, 10 శత్రువిజయం, ఉల్లాసం. 7 అజీర్ణం, ద్రవ్యనష్టం.

వృషభం

(కృత్తిక 2, 3, 4 పాదాలు; రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ లగ్న పంచమాధిపతులు పంచమంలో చేరినా క్రూరగ్రహబలాధిక్యతవల్ల క్రమేణా మీరు మీ బిడ్డల ఆరోగ్యంలో ఏలాంటి అశ్రద్ధ చేయకూడదని సూచిస్తుంది. ముఖ్యవ్యవహార పరిస్థితులలో తగినంతశ్రద్ధ చూపలేక పోతారు. యత్నకార్యం తప్పక నెరవేరుతుందని తోచితే తప్పు చేయడం మంచిదికాదు. ప్రయాణయత్నం అనుకూలంకాదు. స్పెక్యులేషన్ అనుకూలించదు. 5 తృప్తి, శుభవార్త.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో లగ్నాధిపతి సుఖస్థానానికి మరలిపోతాడు. లగ్నకేంద్రంలో లగ్నాధిపతితో క్రూరగ్రహబలంవల్ల లగ్నాధిపతికి బలంకొంత తగ్గుతుంది. అనేకవ్యవహారాల్లో ప్రవేశం కలిగినా సాహసించి ముందు వెనుకలు ఆలోచించక ఏకార్యమూ చేయకుండి. ప్రయాణముతో కూడిన వృత్తివ్యాపారాలు లాభకరం. స్త్రీలతో అభిప్రాయభేదాలు తొలగుతవి. కిందు మంటగా యుంటవి. స్పెక్యులేషన్ వద్దు. 6, 7. ఖర్చు, సరదా.

కర్కాటకం

(పునర్వసు, 4 పాదం పుష్యమి, ఆశ్లేష.)

ఈవారంలో తాత్కాలికంగా పైనా భాగ్యాధిపతి తన ఉచ్చక్షేత్రంలో మీ లగ్నంలో ప్రవేశించడం, తృతీయంలో క్రూరగ్రహబలం తృతీయ సుఖరాజ్యాధిపతితో చేరడం, మీ భావిభాగ్యోదయాన్ని సూచిస్తుందని నమ్మండి. క్రమేణా ఈ గ్రహబలం లాభించి తీరుతుంది. బాధలతో పోరు తగ్గుతుంది. ప్రతికక్షులను ధైర్యంతో ఎదిరిస్తారు. వృత్తి వ్యాపారాల్లో మేలుకలుగుతుంది. స్పెక్యులేషన్ లాభించదు.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1 పాదం)

ఈవారంలో మీ ముఖ్యగ్రహబలం ప్రోత్సాహకరమే నవచ్చు. గురువు లగ్న వ్యయంలో చేరినా లగ్నాధిపతికి లాభంలో యున్నాడు. ముఖ్య వ్యవహారాల్లో సంధి హాలు పెట్టుకోక ముందు కుపాండి. ప్రయాణానికి ఆటంకం లేదా, అనుకున్నంత కలుగుతుంది. కర్చు మంటగాయుంటవి. కుటుంబంలో తాత్కాలిక తగాదా కూడ, సద్దుబాటుకూడ కలిగివున్నది. చదువు సాగదు. స్పెక్యులేషన్ మిగుల లాభకరం.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు.)

ఈవారంలో 10 తేది పంచగ్రహకూటం మీలగ్నంలోనే అవటంవల్ల ముఖ్యంగా లగ్నంలో చంద్రుడు ఉండేవారికి పరిస్థితులు క్రమేణా కత్తెరబోనుగా పరిణమించే సూచనలున్నవి. యత్న కార్యాల్లో సహజనైపుణ్యం తగ్గుతుంది. దురాహాలు పొడము తవి. మనస్సు గజిబిజిగా యుంటుంది. చెడ్డకలలకు గురియౌతారు. ఆధ్యాత్మిక విచారం, శాంతి, తన మిత్రుల సలహా మీకు మేలు కలిగించకలవు. ప్రయాణం ఆవసరం ఐనా సాగదు.

తుల

(చిత్త 3, 4 పాదాలు; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

లగ్న, అష్టమ, వ్యయాల్లో శని, గురు, రవి, శుక్రులు మంచివారు కారని శాస్త్రసమ్మతం. గురుబలం కూడా ఈవారంలో తగ్గుతుంది. లగ్నంలో, లగ్నవ్యయంలో చంద్రుడు ఉండేవారికి శుభఫలం క్రమేణా తగ్గేసూచన లున్నవి. ఆహార విహారాల్లో నియమం, దైవభక్తి, వృత్తి వ్యాపారాల్లో జాగ్రత్త అవసరం. ముఖ్య వ్యవహారాలను తన సలహాతో జరుపుకోవడం మేలు. ప్రయాణంలో, జాగ్రత్త అవసరం. స్పెక్యులేషన్ లాభకరం.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో మీ ముఖ్య గ్రహబలం ప్రోత్సాహకరం. గురుబలం హెచ్చుతుంది. కుటుంబ సామాజిక వృత్తి వ్యాపార వ్యవహారాలను శ్రద్ధతో సాగించ కలుగుతారు. డబ్బు సర్దుబాటు అవుతుంది. ప్రతి కక్షులు తగ్గుతారు. ప్రయాణంఅనుకున్నట్టు సాగదు. స్పెక్యులేషన్ లాభించదు. నూతనయత్నం 5-9-10 ల్లో లాభకరం.

9, 10 తమాషా ఖులాసా 11 జలుబు ఖర్చు హెచ్చు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో లగ్నాధిపతి అష్టమంలో చేరినా రాజ్యంలో ముఖ్య గ్రహబలం హెచ్చుటంవల్ల ముఖ్యరంగాల్లో స్వల్పఆటంకం కొలవిలంబం ఏర్పడుతుంది. కాని చివరకు యత్నకార్యజయం కలుగుతుంది. మాటలు ఆకర్షణీయంగా ఉంటవి. వ్రాత కోతల వల్ల లాభం కలుగుతుంది చరాస్తి పరిష్కారం, ప్రయాణం నిలుపుకోవడం మేలు. స్పెక్యులేషన్ వద్దు.

6, 7 జలుబుబాధ. 11 శ్రమ యత్న లాభం.

మకరం

(ఉత్తరాషాఢ 3 శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో ముఖ్యగ్రహబలం కేంద్రకోణాల్లో యుండటంవల్ల యత్నకార్యాలను ఫలితం అపేక్షించక ఉత్సాహంతో జరుపుతారు. సమాజంలో ఖ్యాతి కలుగుతుంది. వృత్తివ్యాపారాలు లాభిస్తవి. మిత్రులకు మీ సలహా నన్నుతుంది. ప్రయాణం మాత్రం నిలుస్తుంది. స్పెక్యులేషన్ లాభించదు. నూతనయత్నం ముఖ్య కార్యపరిష్కారం 10, 11 లాభకరం,

కుంభం

(ధనిష్ఠ 3, 4 పాదాలు. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

లగ్నాధిపతికి కోణంలో అయినా లగ్నాష్టమంలో క్రూరగ్రహబలం ప్రోత్సాహకరంకాదు. ముఖ్యరంగా లగ్నింటిలో కూడా కడుజాగ్రత్తతో సంచరించవలసి యుంటుంది. వృత్తిలో పై అధికారులతో అభిప్రాయభేదం, వ్యాపారంలో అజాగ్రత్త కుటుంబంలో అనవసరవిచారం ఏర్పడుతుంది. లెక్కల్లో పొరబాట్లు కలుగుతవి. ప్రయాణం 6-7 తప్ప సాగదు. స్పెక్యులేషన్ 10,11 లాభకరం. చరాస్తి పరిష్కారం వద్దు.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.)

తాత్కాలికంగా పైనా లగ్నాధిపతి పంచమంలో 7 నుండి చేరడం మీకు లాభకరం. పంచమంలో క్రూరగ్రహబలం (మిత్రత్వం) వల్ల మీకు లాభం కలుగును. కాలాకాలంగా కాకపోయిన వ్యవహారాలను పరిష్కరించుకో కలుగుతారు. భూమి తగాదాలు సద్దుబాటు అవుతవి. ప్రయాణం చేయవలసి యుంటుంది. వృత్తి వ్యాపారాల్లో క్రమేణా మేలుకలుగుతుంది. స్పెక్యులేషను లాభించదు. 10 శుభవార్తమానము లాభము.

గ్రంథ పరిచయం

శ్రీ అరవిందజీవితము

శ్రీ అరవిందుని జీవిత గ్రంథము 2 వ కూర్పు యిది. అరవిందుని తత్వ మెట్టిదో, యోగ మెట్టిదో, వారి జీవితవిశేషములు యెట్టివో, ఈగ్రంథమునందు దృష్టాంతములతో నీయబడినవి. ప్రకాశకులు తు. కోదండరామారావుగారు, అనంతపురం. వెల 2 రూపాయలు. కావలసినవారు చతుర్వేదుల వేంకటకృష్ణయ్యగారిపేర పుదుచ్చేరికి వ్రాసుకోవచ్చును.

ఛేసిస్టు వ్రతికూల గీతాలు, నాజీశ్రేణుల వెనుక, మన లెనిను

ఇవి బెజవాడ గవర్నరుపేట ప్రజాశక్తి కార్యాలయంవారి ప్రకటనలు. గీతాలు అనే కలు వ్రాసినవాని సంపుటి. వెల అరణాలు. 'మన లెనిను' తుమ్మల వెంకట్రామయ్యగారు చేసిన అనువాదం. వెల అరణాలు. నాజీ శ్రేణుల వెనుక తుమ్మల వెంకటసుబ్బయ్యగారు చేసిన అనువాదం, వెల అర్ధరూపాయి. ప్రజాశక్తికార్యాలయానికి వ్రాస్తే దొరుకుతవి. అనువాదములు గీతముల చక్కని తెలుగులో సోవియటు పరమార్థమును, వీరవిహారమును విపులపరచుచున్నవి.

ప్రేమలత

ఇది శ్రీ పన్యాల రంగనాథరావుగారు రచించిన ఒక ఖండకావ్యం. ఆంగ్లమున కిట్సు వ్రాసిన ఇసబెలాలోని యితివృత్తమీచిన్నికావ్యమున కాధార మని కృతికర్త మనవి. దీని వెల అర్ధరూపాయి. గుంటూరు, సవ్యసాహిత్య పరిషత్తువారికి వ్రాస్తే యీ గ్రంథం దొరకుతుంది.

పదారాధనం

శ్రీ నోముల అప్పారావుగారు రచించిన సంస్కృత స్తోత్రరత్నము లివి. వెల మూడణాలు. గ్రంథకర్తగారి పేర కాకినాడ వ్రాస్తే యిది దొరుకును.

రష్యారాజ్యం-జర్మనీయుద్ధం

గుంటూరులో ప్లీడరు శ్రీ దామరాజు పుండరీకాక్షుడుగారు జంగంకథమాదిరుగా యీ గ్రంథంలో రష్యా చరిత్ర ప్రస్తుత యుద్ధకారణాలు, రష్యా విజయపరిణామాన్ని వివరిస్తూ సులభంగా అర్థమయ్యే వాడుకభాషలో రచించారు. దీని వెల నాలుగణాలు. గ్రంథకర్తగారిపేర గుంటూరు వ్రాస్తే దొరుకును.

శ్రీ స్వామి

ఆంధ్రకవితా విశారద శ్రీమన్నవ వెంకటరాధాకృష్ణశర్మగారు రచించిన శ్రీ సత్యనారాయణశతక మిది. ద్వితీయ ముద్రణము. వెల నాలుగణాలు. కృష్ణాజిల్లా వెలుజేడు శారదాకుటీరంవారు ప్రకాశకులు.

మేఘసందేశము

ఇది ఒక ఆంధ్రానువాదం. వేమూరి వెంకటేశ్వరశర్మగారి రచన. ఎందుకో మేఘదూత అనువాదాన్ని చాలామంది చేసారు. సంస్కృతంలో చదివితే వుండే ఆనందం తెలుగులో చదివినప్పుడుంటుందా? అయినా యీ కవిప్రయత్నం ప్రశంసింపదగినది. పండితులు మెచ్చుకున్నారు. వెల అరణాలు. గ్రంథకర్తగారిపేర విశాఖపట్నం జిల్లా అనకాపల్లికి వ్రాసిన, ఈగ్రంథం దొరకును.

సాముద్రిక చంద్రిక

సాముద్రికశిరోమణి జ్యోతిష సూర్య నారాయణయోగి-కాకినాడ, రచయిత. వెల యొనిమిదణాలు. ఇందులో సంగ్రహంగా సకల సాముద్రికవిషయములు వివరింపబడినవి.

రాష్ట్రప్రబోధం

శ్రీ తోలేటి వెంకటరెడ్డిగారు ఈజాతీయ పదగేయాన్ని రచించి విశాఖపట్నం 22 వ ఆంధ్రమహాసభలో చదివిరి. ఇది విజయనగరాంధ్రమహాసభవారి ప్రథమప్రచురణగా నెలవడింది. వెల రెండణాలు.

శ్రీ లలితాస్తోత్రశతనామములు, భావనోపనిషత్తు అమలాపురం వల్లభాని సుబ్బారావుగారు ప్రకటించిరి. ఇవి అణా అర్ధణా ఖరీదు.

రాయలసీమ గ్రామపరిశ్రమల మహాసభ

మైదకూరు, సెప్టెంబరు 22:—

రాయలసీమ గ్రామపరిశ్రమల మహాసభ నిన్నటిదినం ఇచ్చటి ఆనందాశ్రమంలో శ్రీ బి. రామారెడ్డిగారి అధ్యక్షతను జరుపబడెను. ఎలకూరు ఎల్లయ్యశెట్టిగారు మహాసభను ప్రారంభించిరి. ఈ సందర్భంలో ఆశ్రమంలో శ్రీ కల్లంకొండ కృష్ణయ్య శ్రేష్ఠిగారు కట్టించిన భావియొక్క ప్రారంభోత్సవమును శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు జరిపిరి.

రాయలసీమలో గ్రామపరిశ్రమలు సరిచిన విధము గురించియు దానిని అభివృద్ధిపరుప అనుసరింపతగిన కార్యవిధానము గూర్చి ఉపన్యాసము శివ్వబడెను. ఆనందాశ్రమంలో స్థాపింపబడనున్న రాయలసీమ గ్రామపరిశ్రమల విద్యాలయమునకు అందరు సహాయ మొసగవలెనని ఉపన్యాసకులుద్బోధించిరి. (జ. వి.)



హిందూదేశములోని
బలహీనజనులకు
ఒక సుప్రసిద్ధ డాక్టరు
సలహా

ఇండియాలోని జనులు ఇతర దేశీయుల కంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు. ఇటువంటి ప్రకటనలను మాని, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టుకొనకుడు. హిందువులయొక్క బలహీనత మొదలగు వ్యాధులనుపోగొట్టి, ధాతుపుష్టి కలిగించుటకు, ఆయుర్వేద యునాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన వేలకొలది మంది కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవనవీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినము నుండి మీలో క్రొత్త బలము గలిగినట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులపేరు "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి కలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులను యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "మా "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు చేసెదము" అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందువెల రూ. 5/- తపాలవార్జి రు 0-8-0 ప్రత్యేకం.

మరా:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI.

SAKTI OUSHADHALAYA—DACCA.

అధ్యక్షమధురబాబూగారి
శక్తి ఔషధాలయ-డక్కా

మా మందులను వాడి వాటియొక్క వైశిష్ట్యమును తెలిసికొనుడు.

సరిబాద్యరిష్ట: రక్తమును శుద్ధిపర్చు శ్రేష్టమగు మందు—అత్యుష్ణమును తగ్గించును—కారిజమునకు చురుకు కల్గించును చర్మవ్యాధులను మరియు గనేరియా, మేహము మొదలగు సుఖరోగములను ధూర్తము స్వచ్ఛమైన వనమూలికలతో తయారుచేయబడినది. సీసా రు 1-0-6

ఆశోకారిష్ట: స్త్రీలకు శ్రేష్టమైనఔషధము-ఋతుకాలమును సవ్యమగునట్లు-నొప్పిని తిగ్గించును. గొడ్రాలితనమును పోగొట్టును. సీసా రు 1-0-6

చ్యవనప్రాశ: బలహీనతను, నృష్ణాక్షయమును పోగొట్టి నర్గ, ఉబ్బసము క్షయము మొదలగువ్యాధులు—ముఖ్యముగా బలహీనతకు శ్రేష్టమైన ఔషధము. శేరు (64 తులములు) రు 4-2-0

మకరధ్వజ: మంచి ఆమలానములతో వాడిన అన్ని బలగారిమతో వ్యాధులను మాన్పును. తులము రు 5 8-0

నర్గుణ బాలిజారిత మకరధ్వజ: మామూలు దానికన్న బలమైనది. మంచి మందు. తులము రు 11-0-0

సిద్ధ మకరధ్వజ: బలప్రవర్ధకౌషధము- ఏ కారణమువల్ల కల్గిన బలహీనతనైనను దీర్ఘ వ్యాధులను, వాడి బలక్షయము, నపుంసకత్వమును మొదలైనవి పోగొట్టును. తులము 1-టికి రు 27.8-0

వసంత కుసుమాకర రసము: శుక్ర, మూత్రవ్యాధులను మరియు అతిమూత్రవ్యాధులను పోగొట్టును- క్రమముగా చక్కెరను తగ్గించును. 7 మాత్రలు రు 4 2-0

బ్రాంచీలు: ఇండియా బర్మా అంతటను కలవు.

మద్రాసు బ్రాంచి: 157, బ్రాడ్వే, జి. టి. మద్రాసు

ఆంధ్రదేశమంతటను స్టాకిస్టులు కలరు.

మేనేజింగ్ ప్రొప్రైటరు:—మధురమోహన్ మహోపాధ్యాయ చక్రవర్తి బి. ఏ.
ప్రొప్రైటర్లు:-మధురమోహన్, లాల్‌మోహన్, ఫణీంద్రమోహన్ ముఖోపాధ్యాయ చక్రవర్తి. నెల్లూరులో యేజంటుకావలెను.

కనపడుటలేదు

సౌభాగ్య బంగారమ్మ చిత్తచాంచల్యమువల్ల యిప్పటికి సుమారు ఒక నెలక్రిందట యెటో వెళ్లిపోయినది. ఆమెకు ముప్పదిసంవత్సరముల వయస్సు. ముఖమునందు స్ఫోటకపు మచ్చలు, చామనచాయ రంగు, రెండుకండ్లయందు నల్లగ్రుడ్డుకు వెలుపల నొక చిన్నమచ్చయున్ను కాళ్లపుకడియములున్ను, మెడలో మంగళసూత్రమున్ను, సుమారు అయిదు అడుగుల యెత్తున్ను యీ గుర్తులుగల స్త్రీని యెవరైన పట్టుకొని యీ దినపత్రికద్వారా తెలిపినయెడల యిరవై రూపాయలు బహుమాను మివ్వబడును.

కాపూరు బ్రహ్మాయ్య,
పేటపాలెం, చీరాలపోస్టు,
తెనాలితాలూకా, గుంటూరుజిల్లా.

ప్రకటన

"తెలుగు యింగ్లీషు చదువుకొనియుండి ఆయిలు యిజనులు గ్యాసు యిజనులనీ విషయమై సంపూర్ణజ్ఞానము అనుభవముకలిగి వాటిని సమర్థతతో మరమ్మతు చేసి సక్రమముగా నడపగల డ్రైవరు కావలెను. వివరములతో మాకు వెంటనే దరఖాస్తులు పంపవలెను.

శ్రీ సూర్యనారాయణ స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు, పందలపాక, తూర్పుగోదావరిజిల్లా."

కావలెను

సముద్రమట్టానికి 6500 మొదలు, 8000 అడుగులయెత్తున నున్న కొట్టగుడికొండలపైన పండిన అన్నిరకాల కొలుకుమలై టీని అమ్మటానికి పెద్ద పట్టణాలన్నిటిలోను, ఏజంట్లు కావాలి.

మీ మరతులతో వ్రాసుకోండి:—
KOTTAGUDI PLANTATIONS LTD.,
Bodinayakanur, South India.
(ఉత్తరప్రత్యుత్తరాలన్నియు ఇంగ్లీషులోనే జరుపవలెను.)

క్రొత్తదిగాని లేక సెకెండుహాండుదిగాని, బిల్లింగుమెషిను ఒకటి కావాలి. పూర్తివివరాలతో వ్రాసుకోండి: మెస్సర్సు సల్తానాలీ & కో, చిక్‌పేట, బెంగుళూరుసిటీ.

నోటీసులు

రంగూనులో నా వద్ద పనిచేసిన పెంటయ్య అను నాతడు యెచ్చటయున్నది నాకు వ్రాసుకొనగోరుచున్నాను. జాన్ బేకర్, (మోటార్ యింజనీర్ C/o గవర్నమెంటు సెంట్రల్ వర్కుషాపు, కాన్పూరు.

పవరాఫ్ అటర్నీ రద్దుపర్చుట

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, మేము 30-11-1936 తేదీన, గుంటూరుజిల్లా, నిడుబ్రోలు గ్రామకాపరస్తులు, అగ్నికులక్షత్రియులు నగు, నట్రా వెంకట సీతారామస్వామిగారి కుమారుడు సుబ్బారావుగారికి యిచ్చిన జనరల్ పవర్ ఆఫ్ అటర్నీ రద్దుచేయడమైనది. ఇకనుంచి వారు మా ఏజంటుగాదు.

హైదరాబాదు (డక్కన్) 1-10-42
హరికిషన్‌దాసు గులాబ్‌దాసు
హరిదాసు విఠల్‌దాసు,
సేఠ్ గులాబ్‌దాస్ హరిదాస్ & సన్సు యజమానులు, రైస్‌మిల్లు, నిడుబ్రోలు.

శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టు ఫయిల్
O. S. No 221/42
వాది:—సుబ్బరి అన్నపూర్ణమ్మగారు.
ప్రతివాది:—కొర్ని రామయ్య.
ప్రోనోటు, తాలూకు బాకీ హాసలు

వృద్ధులు రాబట్టేనిమిత్తము నీపైని వాది దావా దాఖలుచేయగా కోర్టువారు 20-10-42 తేదికి వాయిదా వేయించినారు. గాన సదరు వాయిదారోజున యేమైనా ఆక్షేపణ యున్నయెడల స్టేటుమెంటు దాఖలు చేసుకోవలెను. లేనియెడల నీపైని ఎక్స్‌పార్టి డిక్రీ పొందడమగునని యిందుమూలముగా తెలియచేయడమయినది.

గుడివాడ వెంకటలక్ష్మణరావు,
బి. ఎ. బి. యల్.
వాదితరపు అడ్వకేటు, శ్రీకాకుళం

రూ. 1000 బహుమతి
ఒక్కరోజులో బహిష్టు
మెన్సోలెఫ్ మాత్రల:—ఆగిపోయిన బహిష్టును ఒక్కరోజులో కలిగించును. వెల రూ. 5—8—0.
సంతానప్రతిరోధము:—చూచుమెంతోదుల చాంపాలెంచు సంవత్సరములవరకును సంతానము నిరోధించును. వెల రూ. 2—4—0.
శాశ్వతముగా నిల్చుటకు రూ. 5—4—0. పైకెండు గుణములేనివని బుజువుచేసినచో రూ. 1000 బహుమతి.
KAVIRAJ L. SINGHA, B. R. V. B.
Tarn Taran (Punjab). c (2-94)

ఉత్తరహిందూస్థాన్ పరిస్థితి

బొంబాయిలో పోలీసుకోర్టును తగలబెట్టిరి

అరెస్టులు - శిక్షలు

మజగాను పోలీసు కోర్టును తగలబెట్టుట

బొంబాయి, అక్టోబరు 3:—

నేడుర్రాత్రి యెవరో కొందరు మజగాను పోలీసుకోర్టును తగలబెట్టారు. చాలా రికార్డులు తగలబడ్డాయి. నగరంలో అన్నివైపుల నుంచిన్నీ ఫయిరు యింజనులు వచ్చాయి. రెండు గంటలసేపు నిప్పుచల్లగా మంటలు చల్లారాయి. ఈకోర్టు అడుసుభాగము పై భాగము అంతాకూడా కర్రపలకలతోనే కట్టబడెను. కోర్టు ద్విభాషి తన కుటుంబముతో యీభవనంలో రెండవ అంతస్తులో నివసిస్తున్నాడు. మంటలు లేవగానే ఇతడు ఫైరుయింజనుల నిమిత్తం టెలిఫోనుచేశాడు. యితనిని యితని కుటుంబమును దీని పక్కనున్న చెరసాలలోవున్న కొంతమంది నేరస్తులను కాపాడారు. ద్విభాషి నవుకరులలో యిద్దరికి బట్టలు కాలింది. వారిని హాస్పిటలుకు పంపించారు. కోర్టుసామాన్లు కచేరియున్న రికార్డులున్ను కింది అంతస్తులో వున్నాయి. రాజధాని మేజస్ట్రేటుకోర్టు రెండవ అంతస్తులో వుంది. ద్విభాషి కుటుంబంవారు కూడా యీ అంతస్తులోనే నివసిస్తున్నారు. ఈ రెండు అంతస్తులూ పూర్తిగా తగలబడిపోయాయి. ప్రక్కనున్న భవనాలలో మరివక మేజస్ట్రేటు కోర్టున్ను యితర ఆఫీసులున్ను వున్నాయి. పైరుయింజనులు వీటిని కాపాడాయి.

వీధులలో తిరుగుతు కేకలువేస్తున్న ముగ్గురు కాంగ్రెసు వర్కరులను నేడు అరెస్టుచేశారు.

ఖేరుగారి కుమారునకు శిక్ష

వెనుక బొంబాయి ప్రధానమంత్రిగా పనిచేసిన బి.జి.ఖేరుగారి కుమారుడు ఎస్.బి. ఖేర్ గారు పికెటింగు చేసినందుకు నేడు బాంద్రా మేజస్ట్రేటు 4 నెలలు కఠినశిక్షవేశాడు.

నిన్న ప్రజలు హైకోర్టుకు వెళ్లకుండా నిరోధించినందుకు హిమతీలాల్ జగజీవనదాసే యువకుడైన న్యాయవాదికి నేడు మజగాను కోర్టులో ప్ర. రా. మేజస్ట్రేటు మూడునెలలు కఠినశిక్షను రు 100 బజుల్మానాను వేశాడు.

బెంగాలు

ఖైదీలు దుర్గపూజచేయుటకు ధనసహాయము

బెంగాలులో వేరువేరు జయిళ్లలోవున్న సెక్యూరిటీ ఖైదీలు దేవీనవరాత్రులలో దుర్గపూజ చేసుకొనుటకు వారి కందరికి పంచిపెట్టవలెనని కోరుతూ బెంగాలు రాష్ట్రం హిందూమహాసభవారు బెంగాలు ప్రధానమంత్రికి 500 రూపాయలకు చెక్కు పంపారు.

చాందుపూరు—ఇక్కడ వక కుటీరంలో దుర్గాపూరు యూనియనుబోర్డు ఆఫీసున్న పోస్టాఫీసున్న వున్నాయి. దీనికెవరో నిప్పంటించారు. గుడిశ కొంతతగులబడింది. ఈ సందర్భంలో యిక్కడ 7 మంది యువకులను పోలీసువారు అరెస్టుచేశారు.

దినాజపూరు— బుహారు మీటులో యిళ్లను తగులబెట్టుట దోపిడులు మొదలైన నేరాలు చేసినందుకు వకనిని అరెస్టుచేయుటకు పోలీసువారు గత నెల 23 తే మొరదుగా గ్రామం వెళ్లారు. అప్పుడు ఆగ్రామస్తులు పోలీసువారినందరిని కొట్టి వకయిళ్లో కొంతకాలం బంధించారు. తరువాత వదిలేశారు. పోలీసువారితుపాకులలో రెండిటిని తీసుకొని పోయినారు. ఆమనుష్యుని పోలీసువారిప్పుడు అరెస్టుచేసి దినాజపూరు తీసుకొచ్చారు.

ఢక్కా—ఢక్కాజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శిని నేడు ఢక్కాలో అరెస్టు చేసి రిమాండులో వుంచారు.

కలకత్తా—నిన్నరాత్రి హరీశముఖర్జీ రోడ్డులో బెంగాలురాష్ట్రీయ కాంగ్రెసు సంఘం అధ్యక్షురాలు శ్రీమతి లావణ్యా ప్రభాదత్తు సతిగారి ఇంటిని పోలీసువారు సోదాచేశారు. వారికి శిక్షార్హమైనవేవీ దొరకలేదు.

ఈ వారాళ పొద్దున్న 8 యిళ్లను సోదా చేశారు. ఆరుగురిని దర్యాప్తునిమిత్తం పోలీసు స్టేషనుకు తీసుకెళ్లారు.

బాంకురాలువీధిలో రాజధాని మేజస్ట్రేటుకోర్టు వసారాలో గత నెలలో పూతపదములను అరచినందుకు యిద్దరికి నేడు చెరి 50 రూపాయల జుర్మానా లేక నాలుగు వారాలు కఠినశిక్ష వేయబడెను.

మయిరు అలారంపెట్టెను పగులగొట్టుటకు వకడు ప్రయత్నించినందుకు వానికి 6 నెలలు కఠినశిక్ష వేయబడెను.

కొన్ని రోజులక్రితం కారనువాలీసు వీధిలో ట్రాము వేట్రాలీ బాళ్లను నరికినందుకు మరివకనిమీద కేసుచేయబడెను. 500 రూపాయలకు పూచీ కత్తును జామీనును యిస్తేవానిని వదలివేయవలెనని మేజస్ట్రేటు వుత్తరువు చేశాడు.

చాలాస్థలములను తగులబెట్టుట

తమలుకు—తమలుకులో ఎవరోకొందరు దొరతనంవారి క్రాసుమహాలు, సబురిజిస్ట్రారు కచేరీలను కల్లుసారాయి దుకాణాలను తగులబెట్టారు. దొరతనంవారికి చాలా నష్టం కలిగింది.

సుతహాట్టా పోలీసుస్టేషను పరిధిలోనికి కుక్రహాట్టాలో గతనెల 29 వ తేది రాత్రి ఖాసుమహాలు, సబురిజిస్ట్రారు, పోస్టు ఆఫీసులను కల్లుసారాయి దుకాణాలను తగులబెట్టారు.

5000 మంది దాడిచేయుట

ఆవాడే 5000 మంది సదరుపోలీసుస్టేషనుమీద దాడిచేశారు. ఆ స్టేషనులోని రికార్డులు నన్నిటిని తగలబెట్టారు. స్టేషనులోవున్న సబ్‌యిన స్పెక్టరున్ను కనిస్టేబుళ్లను తప్పించుకొనిపోయారు. సుతహాట్టాలో ఖాసు మహాలు ఆఫీసు తగులబెట్టారు ఆకచేరీ సబుమేనేజరును తీసుకొని పోయారు. అతని తుపాకిని కూడా తీసుకొనిపోయారు.

దోపిడులు- మహిషదలలో జమీందారుని కచేరీని తగలబెట్టారు. లక్షయద్యులపేట, కలికకుండు, పవుతను చెమగ్రామాలలో ధాన్యపుగాదులలోని ధాన్యమును దోచుకున్నారు. ఆ గాదులను తగలబెట్టారు.

మండిగ్రాం పోలీసుస్టేషను పరిధిలనక్రిందవున్న ప్రదేశములో గవర్నమెంటు భవనాల నన్నిటిని తగలబెట్టారు. చాలా నష్టం కలిగింది. (అ. ప్రె.)

మధ్యరాష్ట్రములు

అక్టోబరు 3:—

వార్ధా—నేడుకూడా గాంధిజయంతి జరుపబడెను. ప్రార్థనలు జరిగాయి. విడుదలకుండా 14 గంటలసేపు నూలువడికారు.

నాగపూరు— నాగపూరులో నేడుకూడా దుకాణములను మూయవలసిందని కొందరు నేడు వుదయమున ప్రతిదుకాణం ద్వారచెవుకూవుండగా పోలీసువారు వారిలో ముగ్గురిని అరెస్టుచేశారు. తక్కినవారిని బెత్తాలతో కొట్టి తరిమేశారు.

సంయుక్తరాష్ట్రములు

అలహాబాదు:—నిన్న కొందరు యువతులు అలహాబాదు హైకోర్టులో జడ్జీలుగా వున్న ముగ్గురు భారతీయుల యిళ్లకువెళ్లి మీరు నేడు కోర్టుకు వెళ్లవద్దని వారితో చెప్పారు. జడ్జీలు అంగీకరించలేదు. నిన్న గాంధిజయంతి సందర్భమున వకరిని అరెస్టుచేశారు.

బీహారు రాష్ట్రం:

పాట్నా—"బీహారులో ఝారియాలో హజారీబాగు హెడుపోస్టాఫీసుకిందవున్న కొదర్మ, ఝుమ్రితిలైయ, దోమాచెంచి పోస్టాఫీసులకు యిన్సూర్డు సొత్తులను పంపుట కిదివరకు విధింపబడిన నిరోధము లిప్పుడు తొలగించబడెను. వీటిని మరికొంత కాలంవరకూ పోస్టాఫీసు కిటికీలవద్ద బటువాడాచెయ్యరు. తంతివార్తలు చాలా నిలువవున్నందున కరాచీ, లాహోరు మొదలైన స్థలములకు టెలిగ్రాములు చేరడం చాలా ఆలస్యమవుతుంది"అని పాట్నా పోస్టుమాస్టరు జరుపు ప్రకటించాడు.

హత్యకేసులో హైకోర్టు తీర్పు—జగరూపుఅనే అతడున్ను మరి 7 మందిన్ని పాట్నా జిల్లాలో గోయిచకు గ్రామంలో హితనారాయణ అనే అతని యింటికెళ్ళి నీతమ్ముడు నేనలో పనిమాని వేసేలాను చెయ్యి అని చెప్పారు. అత డంగీకరించ లేదు. వీరు 8 మందిన్నీ హితనారాయణను చంపేశారు, అని వీరిమీద కేసుచేయబడెను పాట్నా జడ్జీ వీరికందరికీ కూడా వురిశిక్ష వేశాడు. వీరు పాట్నాహైకోర్టులో అపీలు చేశారు. హైకోర్టువారు జగరూపుకు మాత్రం వురిశిక్షను ఖాయపరిచారు. తక్కిన 7 మందిన్ని దోష్మిచేసినందుకు వారిలో వకనికి మూడేళ్లున్ను తక్కిన 6 గురికిన్ని రెండేసియేళ్లున్ను కఠినశిక్షవేశారు.

సింధు

కరాచీలో 148 మందికి శిక్షలు

నిన్న నిక్కడ శాసనోల్లంఘనముచేసినందుకు అరెస్టుచేయబడిన వారిలో విద్యార్థులైన బాలికలను యువతులను నిన్నరాత్రి చాలా పొద్దుపోయినతరువాత వదిలేశారు తక్కిన 152 మందిమీదా కేసుచేశారు. నేడు వుదయమున సమ్మరీ విచారణ జరిగింది. మేజస్ట్రేటు 6 గురిని వదిలేశాడు. యిద్దరికి వార్నింగు యిచ్చాడు. మిగతా 144 మందికిన్ని పదేసిరూపాయల జుర్మానా లేక నెలరోజులు జైదూషేశాడు. 30 మంది మాత్రమే జుర్మానాలను చెల్లించారు తక్కిన 114 మందిన్ని జయిలులో నే వుంటామన్నారు.

శిక్షవేయబడినవారిలో పెచ్చువుందికి బి. క్లాసు నేయిస్తున్నారు.

నిన్న సిటీ మేజస్ట్రేటు కోర్టులో కాంగ్రెసు బులిటనులను పంచిపెట్టినందుకు నలుగురిని అరెస్టుచేశారు. వారిమీద యీ వారపొద్దున్న కేసుచేశారు. వారంరోజులవరకు కేసు వాయిదావేయబడెను.

కర్నూలు జిల్లాబోర్డు సభ్యుల అరెస్టు

(*)

జిల్లాబోర్డు మీటింగువద్ద పోలీసు కావలా

బోర్డుతీర్మానముల ధ్రువపరచుట

(మా విలేఖరుల వద్దనుండి)

కర్నూలు, అక్టోబరు 4:—

ఉపాధ్యక్షుడు ఎస్. మల్లిరెడ్డిగారి అధ్యక్షతనింద నిన్నను కర్నూలు జిల్లాబోర్డుసభ జరిగింది. పోలీసువారు కొందరు చేడ్రెసులో వసారాలో తిరుగుతున్నారు. పోలీసు డిప్టీ సూపరింటెండెంటున్ను, పోలీసు సబ్ స్పెక్టరున్ను సాయుధ పోలీసు దళముతో బోర్డు కార్యాలయం చేరువను సిద్ధంగా వున్నారు. సభలో యీదినువ తీర్మానం ఆమోదించబడెను. "ఇప్పుడు దొరతనంవారు దేశమందంతటా అమలు జరుపుతున్న కఠిన విధానమునుపట్ల అసమ్మతిని తెలుపుటకు ఆగస్టునెల 14 తేది అధ్యక్షుడు బి. వి. సుబ్బారెడ్డిగారు బోర్డు ఆఫీసును మూసేశారు. ఈసభవారుదీనిని సమర్థిస్తున్నారు. సుబ్బారెడ్డిగారిని అరెస్టుచేసి జైలులో పెట్టినందునకి సభవారు అసమ్మతిని తెలుపుతున్నారు."

ఈబోర్డులోను, ఆ సెంట్రల్‌లోను సభ్యుడైన ఎస్. నాగప్పగారున్ను, పి. లక్ష్మీరెడ్డిగారున్ను సభముగిసిన తర్వాత బయటికి వచ్చారు. పోలీసువారు వారి నిద్దరిని బోర్డు కార్యాలయము ఆవరణలోనే అరెస్టుచేశారు. వారి యిళ్లను సోదాచేశారు. పోలీసువారు బోర్డు ఆఫీసులోనుంచి యేమీ తీసుకొని పోలేదు

ఆంధ్రరాష్ట్ర రైతుసభ ప్రధాన కార్యదర్శి సి. బాలిరెడ్డిగారిని నిన్నను కంభంలో అరెస్టుచేశారు. (స్వ. వి.)

బోర్డు స్కూళ్ల కావలా

గుడివాడ, అక్టోబరు 1:—

గుడివాడబోర్డు, హైస్కూలును రాత్రిళ్లు కావలాగాయుటకు గాను స్కూలుమాస్టర్లను వంతులప్రకారము కావలాకాయవలసినదిగ కృష్ణాజిల్లాబోర్డు స్పెషలాఫీసరుగారైన శిల్పాకలెక్టరుగారు రుత్తరువుల నిచ్చిరి. ఆ వుత్తరువుల మేరకు రాత్రికి వలసిన ఉపాధ్యాయులు వంతున బాచీలు వేసికొని కావలాగాయుచున్నారు. బోర్డుక్రింద నున్న స్కూళ్లనన్నిటినీ యిదేపద్ధతిని కావలాగాయుచున్నారు.

నిడుబ్రోలు

అక్టోబరు 1:—

శ్రీ హజారీమల్లు లక్ష్మీనారాయణ (స్టూడెంటు ఇ. బి. హైస్కూలు నిడుబ్రోలు) గారిని పొన్నూరుపోలీసు సబ్‌యిన స్పెక్టరుగారు నిన్నసాయంత్రము దేశరక్షణ చట్టముక్రింద అరెస్టుచేసి సబ్‌జైలులో నుంచిరి.

పోలింగరుసతి అరెస్టు

బెజవాడ, అక్టోబరు 2:—

ఈరోజున బెజవాడ సత్యనారాయణపురంలో పోలింగరుసతిగారి అగ్నక్షతన జరిగిన సభను పోలీసులు చెదరగొట్టి పోలింగరుసతి గారినిశిరిపురపుకోటీశ్వరరావుగారిని పింగళి పానకాలరావుగారిని అరెస్టుచేసిరి.

ఈరోజున బెజవాడలో హర్తాలు జరిగెను. హర్తాలుచేయవలసిన దని చెప్పుచున్నదని ఒక కుర్రవానిని అరెస్టుచేసి స్టేషనులో కొంతసేపు వుంచి వదలివేసిరి

వుయ్యూరులో ఆరికపూడి వెంకట్రామయ్యగారి ఆఫీసు సర్చిచేసి కొన్ని కాగితములు తీసుకొని వారిని అరెస్టుచేశారి. వీరి కుమారుని బెజవాడలో అరెస్టుచేసిరి.

శ్రీ॥పుతుంబాక శ్రీరాములుప్రభృతుల అరెస్టు

తెనాలి, అక్టోబరు 1:—

తెనాలి కాంగ్రెసుకార్యాలయములోనున్న శ్రీపుతుంబాక శ్రీరాములు గుం॥ జిల్లాబోర్డు సభ్యులను జిల్లాకాంగ్రెసు సభ్యులను శ్రీ చిట్టినేని అచ్చయ్య తెనాలితాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జాష్టిబసవపున్నయ్య శ్రీ బొడ్డిపాటి సుబ్బారావుగార్లను తెనాలి టవున్ సబ్‌యిన స్పెక్టరు జె. కోటిలింగంనాయుడుగారు అరెస్టు గావించి తెన్నాలి సబ్‌జైలునం దుంచిరి.

ఢిల్లీ

నిన్నను పాత ఢిల్లీలో అల్లరులు జరిగాయి. వీటిని గురించి 30 మందిని అరెస్టుచేశారు. పనులన్నీపరిగానే జరుగుతున్నాయి నేడుకొన్నిచోట్లలో కన్నాటుప్లేసులో కాంగ్రెసువిద్యార్థులు కాంగ్రెసు వూత పదాలను పలుకుతూ వుండగావారిని అరెస్టుచేశారు

అసాం

షిల్లాంగు-పారిపోయిన ఖైదీలను పట్టుకొనుట

అసాములో హోజాయంజి జైలునుండి తప్పించుకొనిపోయిన 76 మంది ఖైదీలలోను 29 మందిని పోలీసువారు మళ్లీ పట్టుకున్నారు.

బ్రిటిష్‌వారి ఉద్దేశ్యములు

(॥)

అమెరికావారి అనుమానము

ఎకనమిస్టు పత్రిక వ్యాఖ్య

లండను, అక్టోబరు 2:—

"అమెరికా: ఇండియా" అను శీర్షికక్రింద ఎకనమిస్టు పత్రిక ఈ క్రింది విధముగా వ్రాయుచున్నది:—

కాంగ్రెసు పక్షమున అమెరికాలో చాలకాలమునుండియు ప్రచారము జరుగుచుండెను. ఈ ప్రచారమును చాలా భారీఎత్తున, చాల తెలివితేటలతో కొనసాగించుచుండిరి. ఇందువల్ల నేచాలవరకు ప్రస్తుతస్థితి యేర్పడినది. భారతదేశమునందలి రాజకీయ విభేదములను తొలగించుటకు బ్రిటిష్‌వారేమియు చేయకపోవుటచేత అమెరికావారు బ్రిటిషు ప్రభుత్వ వైఖరిని విమర్శించుట తటస్థించుచున్నది. సర్ స్టాఫర్డు క్రిప్సుగారు సూచనగావించినప్పుడు మాత్రము, కొంతకాలము వరకు, భారత రాజకీయ పార్టీలు తమలోతాము ఐకమత్యము కుదుర్చుకొనజాలకపోవుటవల్లనే ఒకేబడికకు ప్రతిబంధకము కలుగుచుండెనని అమెరికావారు తలచిరి. కాని అప్పటినుండియు అమెరికా ప్రజల అభిప్రాయము మారినది. అమెరికా ప్రజలకు నిజము తెలియజేయుటకు బ్రిటిషు ప్రభుత్వమువారింక చాలధైర్యవంతగా చేయవలసియుండెనని అమెరికాప్రజలు పలికిచున్నకొద్దీ న్యాయసమర్థమైనదే. చీనావారికివలె అమెరికావారికిగూడ ఈవిషయమున ప్రమేయము కలదు. ఈ నాటకములో అమెరికావారుగూడ పాత్రధారులుగా నుండవలసియున్నారు. ఇంతమాత్రముతో కథ సమాప్తమగుకాదు. అసలు నిజమేమన, బ్రిటిష్ సామ్రాజ్యమునకును, ముఖ్యముగా భారతదేశమునకు సంబంధించిన అన్ని విషయములలోను అమెరికావారికి చాల అనుమానములు కలవు. బ్రిటిషు సామ్రాజ్య సంప్రదాయములను బాగుగా నెరింగియుండుటచే వారికి అనుమానములు కలిగినవి. ఇందుకు కాంగ్రెసువారి ప్రచారము తోడ్పడినది. ఈ ప్రచారము ఇప్పుడు క్రొత్తగా బయలు దేరినది కాదు. చాల సంవత్సరములక్రిందటనే అది ప్రారంభమయ్యెను. బ్రిటిషువారి వాదమును వినగోరిన వారు అమెరికాలో చాలమంది యున్నారనుట నిశ్చయము.

న్యూయార్కు టైమ్సువ్యాఖ్య

న్యూయార్కు, అక్టోబరు 1:—

భారతదేశమునకు స్వాతంత్ర్యమొసంగుటకై క్రొత్తగా రాయబారములు ప్రారంభింపవలెనని అమెరికాయందలి ఇండియాలీగువారు ఈవారము గావించియుండిన తీర్మానముపై వ్యాఖ్యానము గావించుచు న్యూయార్కు టైమ్సుపత్రిక యిట్లువ్రాయుచున్నది:—

నేర మంతయు బ్రిటిషుప్రభుత్వమువారిదే యనుట వ్యవహారమును అతిసులభముగా తేల్చివేయుట యగును. యుద్ధానంతరము భారతదేశము స్వపరిపాలన గావించుకొనుటకాక అవకాశ ముసంగుటయే తమ దృఢసంకల్పమని చర్చిలు కామన్సు సభలో గావించిన ప్రకటనకంటె యెక్కువ స్పష్టమైన ప్రకటనమును బ్రిటిషుప్రభుత్వమువారు గావించుచూ భారతప్రజలు మిత్రమండలి వారికి యెక్కువగా తోడ్పడ వీలగును. చర్చిలుగారు గావించిన ప్రకటన స్పష్టముగా లేదు. ఇంతకుపూర్వమే జరుగవలసిన పనిగూడ ఒకటికలదు. అదియేదన, భారతదేశ ఆంతరంగిక సమస్యా పరిష్కారమునకై యెదురుచూచుచున్న హిందూ మహామ్మదీయ నాయకుల సమావేశమునకు అవకాశ మొసంగి, ఈ సభలకు ప్రోత్సాహ మొసంగవలసియున్నది.

నగర పోకిపందెములు

మదరాసు, అక్టోబరు 4:—

ప్రభుత్వ మహమ్మదీయ కాలేజీ ఆవరణలో యుద్ధనిధి సహాయార్థము జరుపబడుచున్న హాకీపందెముల రెండు సెమిఫైనలు ఆటలో నిన్న సాయంత్రము స్పెన్సర్సుజట్టు మదరాసు గార్డ్సుజట్టును 2-0 గోలులతో ఓడించి ఫైనలుకు నిలిచెను.

కడపటి ఆట లేపు సోమవారము సాయంత్రము 5-45 గంటలకు ఇంజనీరింగు కాలేజీ జట్టుకును స్పెన్సర్సు జట్టుకును జరుగును.

పత్రికా సంపాదకుల మహాసభ

బొంబాయిలో స్థాయిసంఘ సమావేశం

బొంబాయి, అక్టోబరు 3:—

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ స్థాయిసంఘం యీవారళ మధ్యాహ్నం 3 గంటలకు కామా ఇన్‌స్టిట్యూటులో హిందూ పత్రికాసంపాదకులు శ్రీ కె. శ్రీనివాసన్ గారి అధ్యక్షతక్రింద సమావేశ మయ్యెను.

ఢిల్లీలో జరిగిన గత సమావేశము కార్యక్రమ వివరాలను చదివి అవి ఆమోదించిన మీదట ప్రభుత్వము కొత్తగా విధించిన నిర్బంధాలవల్ల ఆ యా రాష్ట్రాలలో పత్రికాసంపాదకులు యే యే కష్టాలు పడుచున్నారనే విషయములను స్థాయిసంఘానికి రాష్ట్రీయ కన్వీనర్లు తెలియపరచిరి. ప్రచురణకు పూర్వమే ఆయా అంశాలను సెన్సారుకు తెలిపి అతని అనుమతిబడయు పద్ధతిని స్థాపించేందుకు రాష్ట్రీయ ప్రభుత్వాలు తీసుకొనుచున్న చర్యలుకూడా వివరింపబడెను.

రేపు మధ్యాహ్నం 2-30 గం. స్థాయిసంఘసభ మళ్లీ సమావేశమునపుడు సభలలో ఆలోచించవలసిన ప్రతిపాదనలను సిద్ధపరుచుటకు 10 మందిగల ఒక ఉపసంఘం నియమింపబడెను.

మహాసభ మొదటిసమావేశము సోమవారం ఉద 11-30 గంటలకు జరుగును.

మిత్రమండలి విజృంభణం

(1 వ పేజి తరువాయి)

పల్లచైనాప్రజలలో ఒకవిధమగు ఉత్సాహము ఏర్పడి విజయసంపాదనకై ఇంకను ఎక్కువగ కృషిచేయ అవకాశము కలుగునని తలచుచున్నాను.

విల్కీగారు చైనాకువచ్చుట చైనాప్రజల స్వాగతమును పొందుట విజయసంపాదనకు మిత్రమండలి రాజ్యాలు గావించుకొనిన దృఢసంకల్పమునకు నిదర్శనము. పూర్తివిజయము పొంది సుస్థిరమగు శాంతి నొసగు నూతనవ్యవస్థను ప్రపంచములో స్థాపించువరకు కలసి పట్టుదలతో పనిచేయ మిత్రమండలి రాజ్యములు గావించుకొనిన సంకల్పమునకు నేటిదినం చైనాప్రజలు విల్కీగారి కొసగుచున్న స్వాగతము మరియొక నిదర్శనము.

విల్కీగారి ప్రత్యుత్తరము

విల్కీగారు ప్రత్యుత్తర మిచ్చుచు చైనాకు అన్నివిధముల సహాయము చేయవలసిన ఆవశ్యకతను అమెరికాప్రభుత్వమునకు ప్రజలకు నచ్చచెప్ప తాను ప్రయత్నించునట్లుగ జెప్పిరి.

గాలియూత గ్రంథకర్తగారి యోగచూర్ణము

(బలవర్ధక ఆహారము)

నేను గాలిలో యీదుటను అభ్యసించుకాలములో ఒక్కొక్కప్పుడు పాలు, పెరుగు, వెన్న, మీగడ, నెయ్యి మొదలగు పోషకపదార్థములు దొరకక పోవుచుండేవి. అట్టితరి గలుగు బాధను నివారించుటకై ఆయుర్వేద, ప్రకృతి, యోగశాస్త్రాను సారముగా నొక చూర్ణమును తయారుచేసి వాడుకొనుచుంటిని. ఇందువలన పైపాలు వగైరా పదార్థములు తగ్గినను బాధ లేకుండెను. దేహము చల్లగా నుండుచుండెను. అత్యధికపోషక పదార్థములను అతిస్వల్ప ప్రమాణములో ఇముడ్చిన ఒక ఆహారవిశేషము. ఇది మందుగాదు. మంచి జీర్ణశక్తిగలవారు వాల్గురోజులు పూటకు అరతులము చొప్పున నాలుగు తులములు దీనిని పుచ్చుకొనుచూ ఆకలి నుందగించిపోవును. దీనినిబట్టియే దీని పోషకత్వమును తెలుసుకొనవచ్చును. పప్పు, పెరుగు, నెయ్యి, గడ్డకూరలు, పాయసము, హల్వా, లడ్డు, మైసూరుపాకము, జిలేబి, మినపసున్ని వగైరాలను విశేషముగా వాడినచో గురుత్వము చేయుటలేదా? ఈ యోగచూర్ణము సేవించుటచే అత్యుష్ణమువల్ల కలిగిన అజీర్ణము, మలబద్ధకము, నుండె బలహీనత, వగైరాలు నయమగును. అతిమూత్రము, మధుమేహము, మేహవాతము, (రక్తపుపోటు) శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, గనేరియా, పుట్టుకోరకము, వరముల బలహీనత, చిక్కిపోవుట, ఋతురక్తము జారీకాకుండుట, అధికముగా ఆగుట, ఋతుకాలపునొప్పి, తెలుపు, యెరుపు కుసుమవ్యాధి, మొదలగు స్త్రీవ్యాధులు నివర్తించును. సమస్త మేహవ్యాధులలోను, పిత్తవ్యాధులలోను అద్భుతముగా పనిచేయును. ఉష్ణతత్వముగలవారికి సంజీవి. బలము, శాంతి, వీర్యవృద్ధి ఇత్యాదులు లభించును. 40 రోజులకు 10 తులముల డబ్బా రు. 2-8 0, పోస్టేజి 7 అణాలు.

సుప్రసిద్ధనటీమణి కొయ్యాళి పద్మావతీ దేవిగారు ఇట్లు వ్రాయుచున్నారు.

"మీ ఔషధంవల్ల మా కుటుంబానికి చాలా సుఖములు కలిగినై. ఇదివరకు వున్న జబ్బులు పోయాయి." —పద్మావతి.

గాలియూత సర్ రాధాకృష్ణన్ ప్రభృతులు కొనియాడిన గ్రంథరాజము. వెల రు. 1, పోస్టేజి 4 అణాలు.

సకల దీర్ఘవ్యాధులకు సులభమైన యోగపద్ధతు లుపదేశింపబడును.

శేషభట్టర్ వీరరాఘవాచార్యులు,
యోగమఠము, ఇలింద్రవారివీధి, ఒంగోలు.

దికో-ఆపరేటివు వైర్ & జనరల్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

నెం. 1 సి, బ్రెతాప్‌రోడ్డు, వేపేరి, మద్రాసు.

ప్రెసిడెంటు:
దివాన్‌బహదూర్ ఎం. బాలసుందరంనాయుడు, సి. ఐ. ఇ.

1. హిందూదేశములో అగ్ని భీమావ్యాపారముచేయు ప్రథమ సహకారసంస్థ.
2. అగ్ని, భీమా, దోపిడి, బందిపోటు, కార్మికసమ్మెలవల్ల కలుగునష్టములు అన్నింటికిని భీమా చేయబడును. ఈ క్లిష్టపరిస్థితులలో మన ఆస్తులను మా సొసైటీలో భీమాచేసి రక్షణము పొందుడు.
3. సుస్థిరమై ఆర్థికసౌష్ఠవముకలిగి, మద్రాసు కో-ఆపరేటివు సొసైటీల రిజిస్ట్రారు వారి తనిఖీకి లోబడి అతిసమర్థతతో నిర్వహింపబడుచున్నది.
4. మన రాజధానిలో ప్రసిద్ధికెక్కిన సహకారప్రముఖులు పలువురు పాలకవర్గములో నున్నారు.
5. మద్రాసు ప్రభుత్వ ఉపాంగసంస్థ.

వివరములకు:
దివాన్‌బహద్దరు యం. బాలసుందరంనాయుడు, సి.ఐ.ఇ., ప్రెసిడెంటు.
లేక రావుబహద్దరు ఎస్. ఆర్. సామ్యప్ప మొదలియారు, ఎమ్.ఎల్.సి.
దికో-ఆపరేటివ్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్,
నెం. 1 సి, బ్రెతాప్‌రోడ్డు, వేపేరి, మద్రాసు